ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 03-04- 2026 | సంపుటి: 17, సంచిక: 1, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## యుద్ధం షాక్..

# సుంకం జీరో!

### ఇరాన్ ఉద్రిక్తతలతో కేంద్రం అత్యవసర నిర్ణయం

కీలక పెట్రోకెమికల్స్‌పై దిగుమతి సుంకం పూర్తిగా రద్దు
జూన్ 30, 2026 వరకు ప్రత్యేక సడలింపు అమలు
ప్లాస్టిక్, ఫార్మా, రసాయన రంగాలకు భారీ ఊరటనిచ్చిన చర్య
సరఫరా అంతరాయం నివారణే ప్రధాన లక్ష్యం
ధరల పెరుగుదల నియంత్రణకు కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2;
ఇరాన్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచ మార్కెట్లు కుదేలవుతున్న వేళ, భారత కేంద్ర ప్రభుత్వం అత్యవసర చర్యలకు దిగింది. దేశీయ పరిశ్రమలను రక్షించడంతో పాటు సరఫరా సంక్షోభాన్ని

2లో

## గ్యారంటీలపై సందేహాలుంటే

# తెలంగాణకు రండి

కొచ్చి : యూడీఎఫ్ ప్రకటించిన గ్యారంటీలపై విమర్శలు చేస్తున్న వారు అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా చూసి..తమ ట్రాక్ రికార్డు పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు. కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, ఆయన మంత్రులు తెలంగాణకు వస్తే తాము గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రత్యక్షంగా చూపుతామని సీఎం తెలిపారు. కేరళం శాసనసభ ఎన్నికలకు సంబంధించి యూడీఎఫ్ మేనిఫెస్టోను కొచ్చిలో గురువారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేరళంలో పినరాయి విజయన్ హయాం ముగిసిందని, ఇక యూడీఎఫ్ స్వర్ణయుగం మొదలవుతుందన్నారు. మోదీ బ్రదర్స్..పినరాయి కేసీఆర్‌ల మధ్య పోలికలుముఖ్యమంత్రి పినరాయి విజయన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని, కేరళంనూ మోదీ బ్రదర్స్ పాలిస్తున్నారని మోదీ.. విజయన్‌ను ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. దేవుడి స్వంత రాష్ట్రంలో దేవుడి ఆస్తికీ రక్షణ లేదంటూ పరోక్షంగా శబరిమల బంగారం ఉదంతాన్ని సీఎం లేవనెత్తారు. కేరళంలో గత పదేళ్లుగా పినరాయి విజయన్ ప్రభుత్వం కొనసాగుతోందని,

తరువాయి 2వ పేజీలో...

### అవినీతి.. కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్.. విజయన్ కుటుంబాలు

కేంద్ర నిధులు మోదీ కరుణ కాదు ప్రజల హక్కు
యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




# టెస్కోకు ద్రోహం!

### ప్రజా సంస్థలపై ప్రభుత్వ కత్తి.. ప్రైవేటు సంస్థలకు పచ్చజెండా

## నేతన్నల ఉపాధిపై గట్టి దెబ్బ

రూ.105 కోట్ల యూనిఫాం ఆర్డర్ రద్దు వివాదం
రూ.200 కోట్ల పనులు ఇంకా పెండింగ్‌లోనే
కమీషన్ రాజకీయమా? కేటీఆర్ ఘాటు విమర్శలు



రాష్ట్రంలో ప్రజా సంస్థల భవితవ్యంపై మరోసారి రాజకీయ దుమారం రేగింది. ప్రభుత్వ ఆధీనంలోని టెస్కోకు ఇవ్వాల్సిన కీలక ఆర్డర్లను రద్దు చేసి ప్రైవేటు సంస్థలకు కేటాయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ నిర్ణయాలు చేనేత కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ప్రజా ప్రయోజనాల కంటే ప్రైవేటు లాభాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆరోపించడంతో ఈ అంశం రాజకీయంగా మరింత వేడెక్కింది.

హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజాకలం) :
రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రజా ప్రయోజనాలను కాదని, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు లాభాలు చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. "ఇది ప్రజా ప్రభుత్వం కాదు... ప్రైవేటు పరిమిత సంస్థలా నడుస్తోంది" అంటూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన టెస్కో (తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ సరఫరా సంస్థ) వంటి కీలక సంస్థలను పక్కనబెట్టి, ప్రైవేటు వ్యక్తులకు ఆర్డర్లు కట్టబెట్టడం వెనుక పెద్ద స్థాయి అవకతవకలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా సుమారు రూ.105 కోట్ల విలువ గల పాఠశాల యూనిఫాం ఆర్డర్‌ను అకస్మాత్తుగా వెనక్కి తీసుకోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ సంస్థలను బలహీన పరచడమే కాకుండా, ప్రైవేటు కంపెనీలకు అన్యాయం లాభాలు చేకూర్చుతున్నారని విమర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

# ఫ్యూచర్ సిటీ వేగం

### నిర్మాణ పనులపై సీఎం ప్రత్యక్ష సమీక్ష

-ఎఫ్‌సీడీఏ కార్యాలయ పురోగతిపై ప్రత్యేక దృష్టి -స్కిల్స్ యూనివర్సిటీ భవనాల పరిశీలన
-పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు -భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపకల్పనలపై సూచనలు



హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజాకలం) :
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ) భవన సముదాయాల నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం నిర్మాణ ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించి, జరుగుతున్న పనుల నాణ్యత, వేగం, రూపకల్పన వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

తరువాయి 2వ పేజీలో...

# ట్రంప్ ఎఫెక్ట్!

### టారిఫ్ భయాలు.. ఫార్మా స్టాక్స్ కుదేలు




హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజాకలం) :
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న ఆర్థిక విధానాలు ప్రపంచ ఫార్మాస్యూటికల్ రంగాన్ని కుదిపేస్తున్నాయి.

తరువాయి 2వ పేజీలో...

- అమెరికా టారిఫ్ నిర్ణయాలతో గ్లోబల్ మార్కెట్లలో కలకలం
- మందుల దిగుమతులపై 100% సుంకాల యోచన
- ఒప్పందాలు లేని ఔషధ కంపెనీలపై కఠిన వైఖరి
- నిఫ్టీ ఫార్మా సూచీ భారీ పతనం
- ప్రధాన భారత ఫార్మా కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- అమెరికా మార్కెట్‌పై ఆధారపడిన సంస్థలకు పెరిగిన ప్రమాదం

# కల్తీకి చెక్... పోలీసుల షాక్!

### కల్తీదారులపై సీపీ సజ్జనార్ ఘాటు హెచ్చరిక

-ప్రజల ఆరోగ్యంపై రాజీకి తావులేదు-నెలరోజుల్లో 92 కేసులు నమోదు
-62 టన్నుల కల్తీ ఆహారం స్వాధీనం -98 మంది అరెస్ట్ వివరాలు వెల్లడి
-ఫుడ్ వ్యాపారులకు అవగాహన - కట్టుదిట్టమైన నిబంధనలు

హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజాకలం) :
హైదరాబాద్ మహానగరంలో కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై నగర పోలీసులు ఉక్కుపాదం మోపనున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి స్వలాభం కోసం కల్తీకి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన ఘాటుగా హెచ్చరించారు. కల్తీ అనేది కేవలం వ్యాపార నేరం కాదని, అది సమాజంపై జరిగే ప్రమాదకర దాడి అని పేర్కొన్నారు.



గురువారం బషీర్బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో హెచ్-పాస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ల అవగాహన సదస్సులో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాంసం, పాలు, బేకరీ ఉత్పత్తులు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, టీ పొడి వంటి విభిన్న రంగాలకు చెందిన సుమారు 200 మంది వ్యాపార ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సులో మాట్లాడుతూ

తరువాయి 2వ పేజీలో...

# యుద్ధం షాక్.. సుంకం జీరో!

మొదటి పేజీ తరువాయి...ఎదుర్కొనేందుకు కీలక పెట్రోకెమికల్ ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా రద్దు చేస్తూ కీలక నిర్ణయం ప్రకటించింది. ఈ సడలింపు తాత్కాలికంగా జూన్ 30, 2026 వరకు అమల్లో ఉండనుంది. అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడిన సరఫరా అంతరాయం, పెరుగుతున్న ముడి పదార్థాల ధరల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా పెట్రోకెమికల్ ఉత్పత్తుల కొరత దేశీయ పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్లాస్టిక్, ఔషధ, రసాయన, ప్యాకేజింగ్ రంగాలు పెట్రోకెమికల్ ముడి పదార్థాలపై అధికంగా ఆధారపడుతున్నాయి. సుంకం మాఫీతో ఈ రంగాలకు అవసరమైన ముడి పదార్థాలు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి రావడంతో ఉత్పత్తి వ్యయాలు తగ్గే అవకాశముంది. దీని ద్వారా పరిశ్రమలు స్థిరంగా కొనసాగడమే కాకుండా, మార్కెట్‌లో ఉత్పత్తుల ధరలు కూడా నియంత్రణలో ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, దేశీయంగా ఉత్పత్తి అయ్యే కొన్ని పెట్రోకెమికల్ వనరులను వంటగ్యాస్ (ఎల్పీజీ) తయారీకి మళ్లించ డం వల్ల పరిశ్రమలకు ముడి సరుకు కొరత మరింత పెరిగింది. ఈ లోటును భర్తీ చేయడానికి విదేశీ దిగుమతులను ప్రోత్సహించే దిశగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావం మధ్య దేశీయ ఆర్థిక వ్యవస్థను కాపాడటంతో పాటు వినియోగదారులపై ధరల భారం పడకుండా నియంత్రించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశంగా భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశ్రమలకు తక్షణ ఉపశమనం కల్పించే కీలక నిర్ణయంగా ఇది నిలిచింది.

# ఫ్యూచర్ సిటీ వేగం

మొదటి పేజీ తరువాయి...

ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయం భవనం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సదుపాయాలతో నిర్మించబడేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నగర అభివృద్ధి దృష్ట్యా ఈ కార్యాలయం కీలక పాత్ర పోషించనున్నందున ప్రతి అంశంలోనూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు ఆదేశించారు. అలాగే, ఆ ప్రాంతానికి సంబంధించిన మొత్తం మాస్టర్ ప్లాన్, రహదారులు, మౌలిక సదుపాయాలు, పచ్చదనం, పారిశుధ్య ఏర్పాట్లు వంటి అంశాలపై కూడా సీఎం సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రూపకల్పనలు ఉండాలని, ప్రజలకు అనుకూలంగా, సుస్థిర అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇదే సందర్భంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన భవన సముదాయాలను పరిశీలించిన ముఖ్యమంత్రి, విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించే విధంగా నిర్మాణాలు ఉండాలని పేర్కొన్నారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, శిక్షణ కేంద్రాలు, వసతి గృహాలు వంటి అన్ని సదుపాయాలు ఉన్నత ప్రమాణాలతో నిర్మించబడాలని, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశించారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా, వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని హెచ్చరించారు. అవసరమైన వనరులు, సాంకేతిక సహాయం అందించడంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని, నిర్మాణ పనుల వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.

## గ్యారంటీలపై సందేహాలుంటే

# తెలంగాణకు రండి

మొదటి పేజీ తరువాయి...

అలాగే 2014 నుంచి సుమారు పదేళ్ల పాటు కేసీఆర్ తెలంగాణను పాలించారన్నారు. పినరాయి కుటుంబ పాలన, అవినీతి, అసమర్థ పాలన విషయంలో పినరాయి విజయన్, కేసీఆర్‌ల మధ్య అనేక పోలికలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2023లో తెలంగాణలో మాదిరి మార్పే ఈసారి కేరళంలో చోటుచేసుకుంటుందని సీఎం అన్నారు. పినరాయి విజయ్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపుతారని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. పో మోనే విజయా,వ్యాఖ్యపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... విజయన్ తమకు రాజకీయ ప్రత్యర్థి అని, మోదీలా మాట్లాడటం తనకు సాధ్యం కాదని, విమర్శించకుండా ఉండటం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. అవినీతి నియంత్రణ, ఆదాయానికి గండిపెట్టే అంశాలను నియంత్రించడం, కేంద్ర పథకాల గరిష్ట వినియోగం, రాష్ట్రానికి రావలసిన నిధుల సాధన.. తమ ప్రాధాన్య అంశాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కరుణ కాదని.. అది ప్రజల హక్కు అనే విషయం ప్రజలకు తెలియజేస్తామని సీఎం తెలిపారు. యూడీఎఫ్ కార్మికుల కూటమి అని, కూటమిలో నిజాయితీగల నాయకులు ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. తొలి క్యాబినెట్ నుంచే హామీల అమలు..కేరళంలో యూడీఎఫ్ గ్యారంటీలు అమలు సాధ్యమా అని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని..దానికి సమాధానం తెలంగాణ రాష్ట్రమే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి క్యాబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 25 లక్షల రైతు కుటుంబాలకు చెందిన రూ.21 వేల కోట్ల రుణాలను తాము మాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సాగు చేసుకునే రైతులకు ఎకరాకు రూ.12 వేలు చొప్పున ఏడాదికి రూ.18 వేల కోట్లు రైతు భరోసా కింద అందజేస్తున్నామని సీఎం తెలిపారు. 67,173 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, వివిధ శాఖల్లో నియామకాలు పూర్తి చేయడంతో పాటు ప్రజల సమక్షంలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశామని సీఎం వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, 10 వేల బస్సులు, 50 వేల సిబ్బందితో ఉన్న ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చామని సీఎం తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు నెలకు రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు ఆదా అవుతోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మహిళలను బస్సుల యజమానులుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ –2047 ప్రకారం తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపనున్నామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ వృద్ధిరేటు 10.8 శాతంగా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్యమని తాము నిరూపించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కేపీసీసీ ప్రెసిడెంట్ సన్నీ జోసెఫ్, కేరళ సీఎల్పీ నేత వి.డి.సతీషన్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీప్ దాస్ మున్షీ, యూడీఎఫ్ కన్వీనర్ ఆదూర్ ప్రకాష్, ఐయూఎంఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.కె.కున్హాలికుట్టి తదితరులు పాల్గొన్నారు.కేరళం లో ఇందిరా ఐదు గ్యారంటీలు:కేరళం శాసనసభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలోని ఇందిరా ఐదు గ్యారంటీలు: కేరళ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కేఎస్ఆర్టీసీ, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.కాలేజీ చదువుతున్న బాలికలకు నెలకు రూ.1,000 ఆర్థిక సహాయం.సంక్షేమ పింఛన్లు నెలకు రూ.3 వేలకు పెంపు. మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాండీ పేరుతో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా.యువతకు స్వయం ఉపాధి కోసం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు.ఐదు గ్యారంటీలతో పాటు సముద్ర, విమానయాన రంగాలకు సంబంధించి ఐదు డ్రీమ్ ప్రాజెక్టులు, వయనాడ్‌లో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు వాగ్దానాలు ఉన్నాయి.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్:02 (ప్రజా కలం ప్రతినిధి )

మండల కేంద్రంలోని సెంటర్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని, రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర 2400 రూపాయలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం మా ప్రాధాన్యత అని తెలిపారు. కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రైతులకు లాభదాయకమైన విధానాలను అమలు చేస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యార్లుజిల్లాలో ఈరోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకున్నామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకం, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి, రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను శుభ్రంగా, తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు. అంతకుముందు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చేర్మన్ ఎలా వెంకటరెడ్డి లు రైతుల సౌకర్యార్థం మార్కెట్ లో సీసీ కళాలు ఏర్పాటు కోసం కోటి 50 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీసీ కల్లాలు ఏర్పాటు చేసేందుకు నిధుల మంజూరుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, తహసిల్దార్ వరప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, మార్కెట్ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# టెస్కోకు ద్రోహం!

మొదటి పేజీ తరువాయి...

ఇదే సమయంలో సంక్షేమ శాఖ ద్వారా టెస్కోకు రావాల్సిన రూ.200 కోట్ల విలువ గల దుస్తులు, దుప్పట్ల సరఫరా ఆర్డర్లు ఇంకా ఇవ్వకపోవడం కూడా ప్రశ్నార్థకమని ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వ సంస్థలకు రావాల్సిన పనులను ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి, ప్రైవేటు వారికి మార్గం సుగమం చేస్తున్నారా?" అని ఆయన నిలదీశారు. ఈ విధానాల వల్ల అత్యంత నష్టపోతున్నవారు చేనేత కార్మికులేనని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. టెస్కో ద్వారా పనులు వస్తే వేలాది నేతన్నలకు ఉపాధి లభించేదని, ఇప్పుడు ఆ అవకాశాలు కోల్పోయి వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని తెలిపారు. "నేతన్నల చెమటతో నడిచే వ్యవస్థను కూలదోసి, కమీషన్ల కోసం ప్రైవేటు దారులు తెరవడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాల వెనుక కమీషన్ల రాజకీయమే ప్రధాన కారణమని కేటీఆర్ ఘాటుగా ఆరోపించారు. "ప్రజల డబ్బుతో ప్రైవేటు లాభాల పండుగ జరుపుతున్నారు. ఇది పాలన కాదు... దోపిడీ వ్యవస్థ" అంటూ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై "దండుపాళ్యం ముఠా"లా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ప్రజా సంపదను కొంతమందికి కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇలాంటి విధానాలతో ప్రజా సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతింటుందని, భవిష్యత్తులో ప్రభుత్వ రంగం పూర్తిగా క్షీణించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. వెంటనే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకుని టెస్కోకు ఆర్డర్లు కేటాయించాలని, చేనేత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం, ప్రైవేటు ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంటే ప్రజలు కచ్చితంగా గమనిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. నేతన్నల ఉసురు తీసుకుంటున్న ఈ విధానాలకు ప్రజలు తగిన సమయంలో గట్టి సమాధానం చెబుతారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా గట్టి ఎదురుదెబ్బ తప్పదని స్పష్టం చేశారు.

# కల్తీకి చెక్... పోలీసుల షాక్!

మొదటి పేజీ తరువాయి...

సీపీ వెల్లడించిన వివరాల ప్రకారం, గత నెల రోజుల వ్యవధిలోనే నగరవ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించి 92 కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో సుమారు 62 టన్నుల కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడుతున్న 98 మందిని అరెస్టు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా కొన్ని కేసుల్లో దర్యాప్తు కొనసాగుతోందని, అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరుగుతాయని పేర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం కోసం కల్తీకి పాల్పడటం తాత్కాలిక ప్రయోజనం మాత్రమేనని, దీర్ఘకాలంలో అది వ్యాపారానికి మరియు సమాజానికి నష్టమేనని హెచ్చరించారు. కల్తీ రహిత తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేసిన సీపీ, హైదరాబాద్ నగరానికి దేశవ్యాప్తంగా మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచి పేరు, ఖ్యాతిని కాపాడటం ప్రతి వ్యాపారి బాధ్యత అని అన్నారు. నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా నగర ప్రతిష్ఠను నిలబెట్టాలని కోరారు. ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని, సమాచారం ఇచ్చిన వారికి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.నిజాయితీగా వ్యాపారం చేసే వారికి పోలీస్ శాఖ, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని సీపీ హామీ ఇచ్చారు. చట్టబద్ధంగా వ్యాపారం నిర్వహించే వారిని ప్రోత్సహిస్తామని, అక్రమాలకు పాల్పడే వారిని కఠినంగా ఎదుర్కొంటామని చెప్పారు. ఆరోగ్యవంతమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాపార ప్రతినిధులు తమ సమస్యలను, క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీపీ దృష్టికి తీసుకువచ్చారు. అనవసర ఇబ్బందులు లేకుండా నిబంధనల ప్రకారం వ్యాపారం సాగించేందుకు సహకరించాలని కోరగా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చారు. పోలీసుల చొరవను వ్యాపారులు అభినందిస్తూ, కల్తీ నిర్మూలనలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు డీసీపీ శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగరంలో కల్తీపై మరింత కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రాఘవ్ చద్దాకు ఆప్ షాక్

న్యూఢిల్లీ : అరవింద్ కేజ్రీవాల్ తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలు ముఖ్యంగా సామాన్యుల ఇబ్బందులపై తన గళాన్ని వినిపించే యువ ఎంపీ రాఘవ్ చద్ధాను రాజ్యసభ డిప్యూటీ నేత పదవి నుంచి ఆప్ తొలగించింది. ఆయన స్థానంలో ఎల్పీయూ ఛాన్సలర్ అశోక్ మిట్టల్‌ను నియమించింది. అయితే, ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలను మాత్రం ఆ పార్టీ ఎటువంటి ప్రకటన చేయలేదు.రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి యువ ఎంపీ రాఘవ్ చద్ధాను అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ తొలగించారు. ఆయన స్థానంలో పంజాబ్ ఎంపీ, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ఛాన్సలర్ అశోక్ మిట్టల్‌ను నియమించారు.

## కలం కౌంటర్




# ట్రంప్ ఎఫెక్ట్!

మొదటి పేజీ తరువాయి...

ఒకవైపు ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, మరోవైపు ఔషధ దిగుమతులపై భారీ టారిఫ్‌లను విధించే నిర్ణయం పెట్టుబడిదారుల్లో ఆందోళనను రేకెత్తిస్తోంది. అమెరికాలో మందుల ధరలు అధికంగా ఉన్నాయనే విమర్శల నేపథ్యంలో, దిగుమతి ఔషధాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే ప్రతిపాదనను ట్రంప్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం దేశీయంగా ఔషధ తయారీని ప్రోత్సహించడం, అలాగే విదేశీ కంపెనీలపై ఒత్తిడి తీసుకురావడం అని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రత్యేకంగా అమెరికా ప్రభుత్వంతో ధరల ఒప్పందాలు కుదుర్చుకోని ఫార్మా కంపెనీలను లక్ష్యంగా చేసుకుని ఈ టారిఫ్‌లు అమలు చేసే అవకాశముందని సమాచారం. దీనితో అమెరికా మార్కెట్‌పై అధికంగా ఆధారపడిన భారతీయ ఔషధ కంపెనీలు పెద్ద దెబ్బ తినే ప్రమాదం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ వార్తల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో ఫార్మా రంగం భారీ ఒత్తిడిని ఎదుర్కొంది. నిఫ్టీ ఫార్మా సూచీ గణనీయంగా పడిపోయింది. ప్రముఖ కంపెనీలు అయిన సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, డివిస్ ల్యాబ్స్, సిప్లా, బయోకాన్ వంటి సంస్థల షేర్లు 3 నుండి 6 శాతం వరకు క్షీణించాయి. కొన్నిచోట్ల పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరపడం వల్ల మరింత ఒత్తిడి పెరిగింది. అమెరికా మార్కెట్ భారత ఫార్మా రంగానికి కీలకం. దేశీయ ఔషధ ఎగుమతుల్లో గణనీయమైన భాగం అమెరికాకే వెళ్తుంది. ముఖ్యంగా జనరిక్ మందుల సరఫరాలో భారత కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇలాంటి సమయంలో భారీ టారిఫ్‌లు అమల్లోకి వస్తే, లాభాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు, అమెరికాలోనే తయారీ యూనిట్లు ఏర్పాటు చేసే లేదా స్థానికంగా పెట్టుబడులు పెంచే కంపెనీలకు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపులు లభించే అవకాశముందని సమాచారం. దీంతో భవిష్యత్తులో భారతీయ కంపెనీలు అమెరికాలో పెట్టుబడులు పెంచే దిశగా ఆలోచించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రపంచ మార్కెట్లలో కూడా ఈ పరిణామం ప్రభావం చూపుతోంది. యూరప్, ఆసియా మార్కెట్లలో ఫార్మా షేర్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. పెట్టుబడిదారులు రిస్క్‌ను తగ్గించుకునే ప్రయత్నంలో ఫార్మా స్టాక్స్ నుంచి బయటకు వస్తున్నారు. మొత్తం మీద ట్రంప్ టారిఫ్ విధానాలు గ్లోబల్ ఫార్మా రంగానికి కొత్త సవాళ్లను తీసుకొచ్చాయి. ముఖ్యంగా భారత ఔషధ కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. టారిఫ్‌ల అమలు ఎలా జరుగుతుందనే దానిపై స్పష్టత వచ్చే వరకు మార్కెట్లలో ఒడిదుడుకులు కొనసాగవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## సెస్ డైరెక్టర్ కు ఏనుగు మనోహార్ రెడ్డి పరమార్శ



రుద్రంగి, ఏప్రిల్ 02, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం తండ్రి చిన్న గంగారాం ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరమార్శించి మృతుని చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చిన్న గంగరాం మృతి తీరని లోటని అన్నారు. మనోహర్ రెడ్డి వెం వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యకుడు దయ్యాల కమలాకర్ నాయకులు గంగం మహేష్, పూదరి శ్రీనివాస్, దయ్యాల నారాయణ, అల్లూరి గంగారెడ్డి, నాగులపెల్లి రవీందర్, ఉప్పులూటి గణేష్, చెప్యాల గణేష్, కోడిగంటి శ్యామ్ తదితరులు ఉన్నారు.

## వెల్లులలో గ్రామసభ విజయవంతం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా కలం) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా వెల్లుల్ల గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సమస్యలు పరిష్కరించడం, సంక్షేమం, అభివృద్ధి అందించడం లక్ష్యంగా గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఇంద్రమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, ఉప సర్పంచ్ అనిరెడ్డి రాజశేఖర్, కార్యదర్శి చెదల నారాయణ, మాజీ సర్పంచ్ గూడూరు రజిని, వార్డు సభ్యులు, ఏ ఎన్ యం లు,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకెపి సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) పట్టణంలోని కోనరావుపేట గ్రామానికి సాగు నీటిని అందించి పంటలను కాపాడాలని ఆ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ ఎఫ్ సి కెనాల్ ద్వారా పెద్ద వాగులోకి విడుదల చేసి మాన్వార్ కెనాల్ నుంచి సాగు నీటిని గ్రామానికి విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్ ఈ ఎన్ సి కి రైతులు వినతి పత్రం అందించి సమస్యను విన్నవించారు. మెట్టుపల్లి ఎస్ ఆర్ ఎస్ పి ఈఈ సురేష్ కు సమస్యను విన్నవించి బాధను చెప్పుకున్న పట్టించుకోకుండా నీటిని విడుదల చేయడం లేదంటూ ఆరోపించారు. దీంతో చేతికి వచ్చే పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి చెందిన ఒక రైతు కు ఎలాంటి అనుమతి లేకుండా నీటిని అందిస్తూ వారికీ సహకరించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని గ్రామాల రైతులకు కావలసింది సాగునీరేనని దీనిని దృష్టిలో ఉంచుకొని కోనరావుపేట కొండ్రికర్ల గ్రామాలకు సాగునీటిని అందించి పంటలను కాపాడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మారు గంగారెడ్డి, అనిరెడ్డి ఆనంద రెడ్డి,మారు సాయిరెడ్డి, నల్ల రాజేశ్, పెంట ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గుండు ఆంజనేయ స్వామినీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో రూ. 10 లక్షలతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంత్రి ప్రారంభించారు. మండలంలోని గంగాదేవి పల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి మంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మహిళల కోరగా జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని అరవింద్, గ్రంథాలయ చైర్మెన్ సంగనబట్ల దినేష్, పీఏసీఎస్ చైర్మెన్ భీమా సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కూ నిశాంత్ రెడ్డి,దాసరి తిరుపతి, చిర్ర గంగాధర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రుద్రంగిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక



రుద్రంగి, ఏప్రిల్ 02,(ప్రజాకలం ప్రతినిధి)

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల ప్రజా పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. 142 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, మహాలక్ష్మి సిలిండర్లు 2422 మందికి, 451 మందికి తెల్ల రేషన్ కార్డులు, 540 మంది రైతులకు రుణమాఫీ,1054 మందికి రైతు భరోసా, 2071 మందికి గృహ జ్యోతి పథకం, 2135 మందికి పెన్షన్ చేయూత పథకం,183 స్వయం సహాయక సంఘాల, 214 మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, 3062 మందికి ఇందిరమ్మ చీరలు, 158 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం వచ్చినట్టు తెలిపారు. అలాగే ఫ్రీ బస్, సన్న బియ్యం వంటి పథకాలతో ఎంతోమంది లబ్దిపొందుతున్నారని అన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ.. 9 సెంటర్లలో కేవలం 120 మంది పిల్లలే ఉన్నారని అంగన్వాడీ సెంటర్ లో ఇచ్చే పౌష్టికాహారం కోసం మాత్రమే గర్భవతులు బాలింతలు వస్తున్నారని పిల్లలను మాత్రం ప్రయివేటు బదులకు పంపిస్తున్నారని అంగన్వాడీ సెంటర్లను చిన్నచూపు చూస్తున్నారని పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య అంగన్వాడీ సెంటర్లలో లభిస్తుందని తల్లిదండ్రులు గ్రహించి 5 సంవత్సరం లోపు చిన్నారులను అంగన్వాడీ సెంటర్ కు పంపించాలని కోరారు.
ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న సెస్ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామస్థులందరు తీర్మానం చేసి గ్రామ సభకు అందజేశారు. బిఆరెస్ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.

### ఖురేషి ముస్లింలపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా

# కఠిన చర్యలు తీసుకోవాలి

### భక్తి ముసుగు వెనక అరాచక శక్తులు : ఎండీ షబ్బీర్, ఇబ్రహీం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) ఖురేషి ముస్లిం లపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షబ్బీర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం జిల్లా ఉన్నతాధికారులను కోరారు. గురువారం నాడు వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ఎద్దు మాంసం విక్రాయించడానికి వచ్చారనే నెపంతో మోర్తాడ్ గ్రామస్తులు ఎక్బల్, అనిఫ్ ల పైన దాడి చేయడాన్ని తీవ్రంగా



కండిస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపైన, దీని వెనక ఉన్న అరాచక శక్తులను గుర్తించి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా యస్ పి శాంతి భద్రతల పైన దృష్టి సారించాలని భక్తి ముసుగులో అరాచక శక్తుల ఆగడాలు, హనుమాన్ భక్తులుగా రామ భక్తులుగా వేషాధారణతో మతోన్మాద శక్తులు విద్వేషాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అసలైన భక్తి పరులు దాడులు చెయ్యడం బూతులు, విద్వేషాలు రెచ్చగొట్టడం చేయరని అన్నారు. ఆధ్యాత్మిక పరులు శాంతి యూతంగా ఆదర్శంగా జీవించడానికి ప్రయత్నిస్తారని, అలాంటి ఆధ్యాత్మిక, దైవిక జీవితం కలిగి ఉన్న వ్యక్తులు ఇతరుల మతాల పట్ల అగౌరవంగా ప్రవర్తించారని అన్నారు. ద్వేషంతో చేసే కుతంత్రాలను తిప్పికొట్టాలని వారు సూచించారు. ఇలాంటి సంఘటనలను ఏ సమాజం కూడా సమర్థించదని అన్నారు. వందల ఏళ్ళుగా గ్రామాల్లో కటిక ముస్లింలు ఎద్దు మాంసం విక్రాయించడం వృత్తిగా కొనసాగిస్తున్నారన్నారు. ఏది తినాలో ఏది తినకూడదు నిర్ణయించే అధికారం ఎవరికీ లేదని, రాముడు కూడా మాంసం తినే వారు అనే విషయం ధర్మిక గ్రంధాలు చదివితే తెలిసేదని అన్నారు. నేడు వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా ధర్మ జ్ఞానం పొందుతున్నరని అన్నారు. కులామతాలకు అతీతంగా తెలంగాణ సమాజంలో హిందూ ముస్లిం క్రిస్టియన్ శిఖ్ లు సోదరాభావంతో జీవిస్తున్నారని కానీ ఐక్యతను దెబ్బ కొట్టాలని మతోన్మాద అరాచక శక్తులు కుట్రలు చేస్తున్నాయని వెంటనే ఇలాంటి వారిపైన ఉక్కుపాదం మోపాలని తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఫౌండర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షబ్బీర్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## గత కెసిఆర్ పాలనలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

### - ప్రతి కుటుంబానికి సంక్షేమం కోసం పథకాల రూపకల్పన

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) గత కెసిఆర్ పాలనలోనే అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వెల్లడించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సామాజిక వర్గం వివక్షకు గురికాకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమం పథకాలను రూపకల్పన చేశారని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వెల్లడించారు. మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి పట్టణ, మెట్ పల్లి మండలానికి చెందిన 86 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 22,58,000 విలువైన 86 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సమర్థవంతంగా అమలు చేశారని తెలిపారు. ప్రతి కుటుంబం సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయని అన్నారు.
ఆ పది సంవత్సరాల వైభవాన్ని గుర్తుచేసుకుంటూ, అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు వ్యక్తులు మృతి 8 మందికి తీవ్ర గాయాలు

### - మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ధర్మపురి ఎస్సై జి మహేష్

ఎండపల్లి, ధర్మపురి ఏప్రిల్ 01 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ ప్రాంతం లో ఉండే ఎన్ హెచ్ 63 రోడ్డు పై భారత్ పెట్రోల్ బంక్ సమీపం లో తేదీ 01.04.2026 బుధవారం రోజున అర్ధరాత్రి సమయం లో రోడ్డు ప్రమాదం జరిగినది. ధర్మపురి వైపు నుండి జగిత్యాల వైపు వెళుతున్న ఎం హెచ్ 26 సిహెచ్ 5552 నెంబర్ గల సిమెంట్ లోడ్ లారీ, ఏపీ 15 బిఎస్ 8585 రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ పై జగిత్యాల వెళ్లి తిరిగి ధర్మపురికి వస్తున్న క్రమం లో ముగ్గురు వ్యక్తులను అతి వేగంగా ఎదురుగా వచ్చి ఢీకొనగా మోటార్ వాహనం పైన ఉన్న ముగ్గురు వ్యక్తులు ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. తర్వాత లారీ డ్రైవర్ లారీని అదే వేగం తో నిర్లక్ష్యంగా ఎడమవైపు తిప్పగా లారీ యొక్క వెనుక భాగం పక్కన వెళ్తున్న ఆటోకు తగలగా ఆటోలో ఉన్న 8 మంది ఆంజనేయ స్వామి భక్తులకు కూడా గాయాలు



అయినాయి. మృతిచెందిన బాలుర వివరాలు తెలుసు కొనగా ధర్మపురి కి చెందిన మాదాసు అమర్నాథ్ వయస్సు (18) సంవత్సరాలు, అబ్బాపూర్ గ్రామానికి చెందిన పడాల రిశ్వంత్ వయస్సు (16) సంవత్సరాలు, రేచపల్లి గ్రామానికి చెందిన కోల మయాంక్ వయస్సు (15) సంవత్సరాలు అని తెలి సింది. మృతులు 01.04.2026 రోజున 10 గంటల సమయం లో తన స్నేహితుల వద్దకు పోయి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళినారు తిరుగు ప్రయాణం లో లారీ ఢీకొని మృతి చెందారు. మృతులను వెంటనే జగిత్యాల్ ప్రభుత్వ హాసుపత్రికి తరలించడం జరిగినది. లారీ డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా మహారాష్ట్రకు చెందిన సయ్యద్ ఖాసిం బాసుమియా వయస్సు (42) సంవత్సరాలు అని తెలిసినది. మృతులలో ఒకడైన మాదాసు అమర్నాథ్‌తండ్రి అయిన మాదాసు లచ్చన్న యొక్క ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపారు.

## మెట్ పల్లిలో మున్సిపల్ వార్డు సభలు విజయవంతం




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మెట్ పల్లి పట్టణంలోని 26 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ వార్డ్ సభ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కొరకు వార్డు సభ నిర్వహించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, 26 వార్డు లకు సంబంధించిన వార్డ్ సభలలో సంబంధిత వార్డు కౌన్సిలర్లు, సంబంధిత వార్డు ఆఫీసర్ల తోపాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ఆరోగ్య శాఖ, మహిళా సంఘ సభ్యులు, యువకుల, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజా కలం)

పట్టణంలోని దుబ్బవాడ లో గోల్ హనుమాన్ అలయం వద్ద గురువారం హన్మాన్ జయంతి సందర్భంగా ఇండియన్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చెశారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు మణితేజ, గోపాల్, హనుమంతు, రఘు, కిషోర్, రవి, రాజేష్, రణధీర్, రామకృష్ణ, ప్రశాంత్, వినీత్, అజయ్, మణిదీప్, మధు, జయకృష్ణ, శ్రీహరి, రాజేష్,రాహుల్, బద్రి, సుజిత్, నితిన్, మనోజ్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) పట్టణంలోని గోల్ హాన్ మాన్ ఆలయ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకం అనంతరం గోల్ హనుమాన్ ఉత్సాహా విగ్రహం శావాలో అలంకరించిన స్వామివారిని పట్టణ పలు పుర వీధుల గుండా శోభాయాత్రగా బయలుదేరి మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం తోరణాల మధ్య ఘనంగా నిర్వహించారు.. అనంతరం అన్నాప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళ వివాహానికి అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చేయూత



మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) పట్టణంలోని రేగుంటలో నివసిస్తున్న బక్కురి విష్ణుప్రియ కు వివాహం నిచ్చయం, కాగా తండ్రిని కోల్పోయి పేదరికంతో బాధపడుతున్న విష్ణుప్రియ గురించి స్థానిక ప్రజలు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకువచ్చారు. దింతో అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చేయూత అందించింది. 120 మందికి బోజనాలను సరిపడా బియ్యం, కూరగాయలు, నూనె, ఇతర వస్తువులతో పాటు పెళ్లి కూతురుకు పట్టు చీరని అందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, పురాణం రాజేందర్, తారి రాజశేఖర్, కోలా గంగరెడ్డి, పుదరి నాగరాజ్, బాల్క రాకేశ్, అశోక్ గుడికందుల, పుదరి చిన్న నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా కలం
శుక్రవారం, ఏప్రిల్ 3, 2026

# కంగారు పెట్టించిన కగార్

ఆపరేషన్ కగార్... మావోయిస్టులను కంగారు పెట్టేసింది. ఉడుకు రక్తంతో చావంటే తెలియని భయం... వయసు మీరిన తర్వాత వారి వెన్నులో వణుకు పుట్టించింది. మావోయిజంపై ఉక్కుపాదం మోపుతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో భయపెట్టింది. ఆ హెచ్చరికలను మావోయిస్టులు లైట్ తీసుకోవడంతో యాక్షన్ ప్లాన్ అమల్లోకి తెచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వాన్ని భయపెట్టిన మావోలు.. ఇపుడు వాళ్లనే ప్రభుత్వం భయపడే స్థితికి తీసుకొచ్చింది. ఇంతకీ మన దేశంలో మావోల శకం ముగిసినట్టేనా.. వారికి నూకలు చెల్లినట్టేనా..కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా బలగాలు అడవులను జల్లెడపట్టింది. కనిపించిన మావోలను కనిపించనట్టుగా మట్టుబెట్టింది. ఆపరేషన్ కగార్... సత్ఫలితాలనిచ్చింది. మావోయిస్టు ఉద్యమంలో తలపండిన ఉద్ధండులు సైతం స్వచ్ఛందలొంగుబాటుకు దారితీసింది. దీంతో ఆ ఉద్యమం కనుమరుగైపోయింది. మావోయిస్టు ఉద్యమం రక్తాక్షరాలతో చరిత్రగా నిలిచిపోయింది. ఒకటే లక్ష్యం... భారత దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని కనుమరుగు చేయాలి. ఉద్యమంలో ఉన్నవారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి కొత్త జీవితాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. దీంతో తుపాకి వీడండి.. అడవుల్లో అజ్ఞాతం లోంచి జనజీవన స్రవంతిలో కలవండి అనే పిలుపుతో వెనుకాడిన మావోయిస్టులు.ఎన్ కౌంటర్ల తర్వాత స్వచ్ఛంద నిర్ణయంతో మనసు మార్చుకున్నారు. దీంతో మంచి నిర్ణయం తీసుకుని ప్రజాజీవితంలో గడిపేందుకు సమ్మతించారు.మావోయిస్టు ఉద్యమం ఒక చరిత్ర సృష్టించింది. ఇది నిజం. ప్రజా పాలనలో ప్రజా ఉద్యమంగా పురుడుపోసుకున్న మావోయస్టుల పోరాటం ముగిసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అడవుల్లో అన్నలు... పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రం వాళ్లను మోకాళ్లపై నిలబెట్టిందనే చెప్పాలి. ఈ క్రెడిట్ అంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకే దక్కుతుంది. భద్రతా బలగాలకు ఇచ్చిన స్వేచ్ఛతో పాటు పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకొని మావోయిస్టులను అష్ట దిగ్బందనం చేశారు. మావోయిస్టు ఉద్యమంలో సుధీర్ఘకాలం పనిచేసిన అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, దామోదర్ , గంగన్న లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమం ముగిసిందనే చెప్పాలి. మావోయిస్టు పార్టీ చరిత్రలోనే ఇది అత్యంత కీలక లొంగుబాటుగా చెప్పవచ్చు.. మునుపెన్నడూ లేని రీతిలో ఒకేసారి నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలిశారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ ఎలియాస్ కుమ్మదాదా , కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ , రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్న డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. దేవ్‌జీ, సంగ్రామ్‌లకు రూ.25 లక్షల చొప్పున.. మిగిలిన ఇద్దరికీ రూ.20 లక్షల చొప్పున పునరావాసం చెక్కుల్ని అందించారు. రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. మావోయిస్టులు ప్రభావం ఉన్న మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విప్లవాత్మ మార్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టుల ఆగ్రనేతలు ఒక్కొక్కరుగా... తమ అనుచరగణంతో పోలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోయారు.నక్సలైట్ల ఘాతుకానికి బలైన వారిలో అత్యధికులు పోలీసులు కాగా? పోలీసులకు సమాచారం అందించారని ఇన్ ఫార్మర్లపేరుతో అమాయకులను దారుణంగా కాల్చిచంపేశారు మావోలు. ఈ దారుణాలతో ప్రభుత్వాలనే కాదు.. అడవీ ప్రాంత ప్రజానీకాన్ని మావోలు భయపెట్టారు. గ్రామాల్లో ఉన్నవారు భయపడుతూ.. నక్సలైట్లకు ఆశ్రయిం కల్పించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్ని సౌకర్యాలను సమకూర్చాలి. సమీప బ్యాంకులను దోపిడీ చేయడం, పారిశ్రామిక వేత్తలను, పెద్ద పెద్ద భూ స్వాములను, కాంట్రాక్టర్లను, రాజకీయ నాయకులను బెదిరించి ఆర్థిక వనరులు సమకూర్చుకునేవారు. మాటవినకుండా.. చందాలు ఇవ్వని వారిని ప్రాణాలు తీసే విషయంలో వెనుకాడేవారు కాదు. మావోయిస్టుల మాట వింటేనే జీవితం.. వ్యతిరేకిస్తే మరణమే శాసనంగా అమలుచేశారు. వరుసగా జరిగిన పరిణామాలతో మావోయిస్ట్ అగ్ర నాయకురాలు పోతుల కల్పన అలియాస్ సుజాతక్క... పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్... కేంద్ర కమిటీ సభ్యులు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న... అగ్ర నాయకులంతా వరుసగా సుమారు 210 మంది మావోయిస్టులు పోలీసులకు ఆయుధాలు అప్పగించి లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ తెలంగాణకు చెందినవారే. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఈయన మావోయిస్ట్ ఉద్యమంలో ప్రవేశించి అంచెలంచెలుగా అగ్ర స్థానానికి చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పిలుపుతో తుపాకీని పక్కనపెట్టి... అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గడగడలాడించిన మావోయిస్టు ఉద్యమం కనుమరుగైపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంక్షలు... అడవుల్లో గాలింపు చర్యలు... ఆపరేషన్ కగార్ అద్భుత ఫలితాలను ఇచ్చిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇకనుంచి అడవుల్లో తుపాకుల అలజడి వినపడదు. ఎదురు కాల్పులు జరగవు.

## మహిళకు ఆర్థిక సహాయం అందించిన
# విహెచ్ఆర్ ఫౌండేషన్



గొల్లపల్లి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం బొంకురు గ్రామనికి చెందిన గొల్లపల్లి గంగారాం-విజయ దంపతులకు కుమార్తె మనోహరికి 40 సంవత్సరాల క్రితం పోలియో రావడంతో చాలాసార్లు పలు హాస్పటల్లో చికిత్స చేయించి వేలకు వేలు డబ్బులు ఖర్చు పెట్టినా ఫలితం లేకపోవడంతో ఇంటిలోనే మంచానికి పరిమితమైంది.ఆ ఉన్న ఒక కూతురు అనారోగ్యంతో మంచాన బారిన పడటంతో వారి తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోతూ జీవనం సాగిస్తున్నారు.. వారి కూతురుకు 45 సంవత్సరాలు వచ్చిన కానీ చిన్నపిల్ల మాదిరిగా వారి తల్లి సేవలు చేస్తుంది. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డిని కలిసి వారి కుటుంబ పరిస్థితిని వారికి తెలపాలని వారి మిత్రులకు చెప్పడంతో వారు వెంటనే గంగారాం కుటుంబ పరిస్థితిని విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి దృష్టికి చరవాణి ద్వారా తెలుపగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే ఆ కుటుంబ యజమానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మాకు ఆర్థిక సాహయం అందించినా వి హెచ్ ఆర్ ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మలాల ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేశం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గొల్లపల్లి మండల అధ్యక్షుడు బిసగోని మల్లేశం గౌడ్ ఉన్నారు...

## ఘనంగా చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు




గొల్లపల్లి, ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండల వ్యాప్తంగా హనుమాన్ ఆలయాల్లో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామినీ దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుండే ఆలయాల్లో బారులు తీరారు. స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాలలో హనుమాన్ దీక్షావరుల రామనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి.మండల కేంద్రంలోనీ మంగలికుంట బాలా ఆంజనేయ, రామాలయంలో ఆంజనేయ స్వామి, భక్త ఆంజనేయ, అభయ ఆంజనేయ స్వామి ఉత్సవాలలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ కటారి చంద్రశేఖర్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ అర్చకులు శేష వస్త్రం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మం నిర్వహించారు.గోవిందుపల్లె గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల బండ్ల పోటీలు హోరాహోరీగా సాగాయి. ఆలయ నిర్వాహకులు జెండా ఊపి ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించగా ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి దాతలు మ్యాక భూమయ్య లక్ష్మీ, సర్పంచ్ మ్యాక స్వామి 21,116, యూపీఎస్ గోవిందుపల్లి 7 తరగతి విద్యార్థులు 15116, ఉప సర్పంచ్ కోట అశోక్ సుజాత 10116 రూపాయల నగదును గెలుపొందిన వారికి అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి, ప్రముఖ న్యాయవాది చెన్నడి విశాల్ ఆదిత్య రావు, చిర్ర దిలీప్, కిష్టంపేట రమేష్ రెడ్డి, చెన్నడి ఉమేశ్వర్ రావు, గంగాధర నరేష్, సంగం కళ్యాణ్, నల్ల నర్సింహారెడ్డి, చెవులమద్ది వినోద్, సజ్జనపు రవి, మహేష్, రవితేజ, స్వాములు తదితరులుఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీజన్ కార్మికులకు ఎపిఎస్ఈబి
# సర్వీస్ రూల్స్ అమలు చేయాలి



### - ఆర్టిజన్స్,అన్ మ్యాన్ కార్మికుల ధర్నా

పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్,ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ప్రస్తుతం ఉన్న స్టాండింగ్ ఆర్డర్‌ను రద్దు చేసి, ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే సంస్థలో పనిచేస్తున్న ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్లుగా మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులందరికీ జీఓ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని కోరారు.ఇప్పటికే డివిజన్ పరిధిలో రెండుసార్లు సర్కిల్ ఆఫీస్ ముందు వంటా-వార్పు నిర్వహించి నిరసన తెలిపినప్పటికీ, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.యాజమాన్యం తక్షణమే స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించకపోతే,ఈ నెల 7న టీజీఎన్పీడీసీఎల్ కంపెనీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే ఈ నెల 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెనకాడబోమని స్పష్టం చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎల్లయ్య,దాసరి కోటి,గోపతి తిరుపతి,ఆది కొండల్, రాపోలు సురేష్, ఖలీం,భాస్కర్,ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్,వెంకటేష్,హజర్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ కొలువులకు మైనారిటీ యువత ఆహ్వానం

### - జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు

పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ హైదరాబాద్ శిక్షణ ,ఉపాధి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించుటకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆస్ట్రేలియాలో వెల్డర్,స్ప్రే పెయింటర్,ప్యానెల్ బీటర్,కార్ మెకానిక్,ఒమన్ లో డైరెక్టర్ స్టడీస్ అండ్ డెలివరీ,చీఫ్ ప్రాజెక్ట్స్ మరియు టెక్నికల్ ఆఫీసర్,క్లోత్స్ క్లీనర్,అగ్రికల్చర్ ఇంజనీర్, కొబ్బరి కోత కార్మికులు,కాంక్రీట్ 3డి ప్రింటర్ ఆపరేటర్,జర్మనీలో రిజిస్టర్డ్ జనరల్ నర్స్,ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నీషియన్,ఎలక్ట్రీషియన్,ఖతార్ లో రిజిస్టర్డ్ నర్స్ పురుషులు,మహిళలు,హౌస్ కీపింగ్, వెయిటర్స్,కుక్స్,హోటల్ రిసెప్షనిస్ట్ మహిళలు మాత్రమే,గ్రీస్ లో స్పా థెరపిస్ట్ మహిళలు మాత్రమే, ఎలక్ట్రీషియన్లు,




మెయింటెనెన్స్,ప్లంబర్లు,లైఫ్ గార్డ్స్,గార్డెనర్స్,క్లీనర్స్,బెల్ బాయ్స్ ఫిషర్‌మెన్.ఉద్యోగాలు కల్పిస్తున్నామని,అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యార్హత,ధృవీకరణ పత్రాలతో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని మొదటి అంతస్తు,గది నెంబర్ 232 నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పని వేళల్లో 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించవచ్చుఅని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు కు పాదయాత్రగా వెళ్తున్న
# హనుమాన్ స్వాములకు పండ్లు మజ్జిగ పంపిణీ

### - పీపుల్స్ యువసేన సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో




ఎండపల్లి, ధర్మారం ఏప్రిల్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధారణ ధరించి అంజన్న స్వామి దర్శనార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దగ్గరకు కు హనుమాన్ మాల ధారణ స్వాములు వాళ్ళ మొక్కు తీర్చుకొనుటకు కాలి నడకన వివిధ దూర ప్రాంతాల నుండి స్వామి వారి సన్నిధికి వెళుతున్న స్వాములకు వేసవి కాలం దృశ్యా తగు జాగ్రత్తలు పాటిస్తూ క్షేమంగా వెళ్లి రావాలని తెలుపుతూ పీపుల్స్ యువసేన తరుపున సుమారు 200మంది పాదయాత్ర చేస్తున్న స్వాములకు మజ్జిగ మరియు పండ్లు పంపిణీ చేయటం జరిగిందని పీపుల్స్ యువసేన వ్యవస్థాపకులు అధ్యక్షులు సంజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పీపుల్స్ యువసేన అధ్యక్షులు మేకల సంజీవ రావు, ధర్మారం మండల ఉపాధ్యక్షులు గాజుల తిరుపతి, వెల్గటూర్ ఉపాధ్యక్షులు బైకని నాగరాజు, జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్, అరుకుటి రాజ్ కుమార్, గణేష్, పీపుల్స్ యువసేన సభ్యులు పాల్గొన్నట్లు పీపుల్స్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ తెలిపారు.

# వెల్గటూర్ మండలం లో 10వ తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్షకు విద్యార్థులు 100% హాజరు

### - వివరాలు తెలిపిన మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్

ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి )



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం లో పదవ తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్షకు 3 సెంటర్లకు గాను విద్యార్థులు 100% హాజరు అయినట్లు ఎంఈఓ తెలిపారు మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ వెల్గటూర్ తెలంగాణ మోడల్ స్కూల్ 2 సెంటర్ల లో సెంటర్ నంబర్ 6065 లో 199/199, సెంటర్ నంబర్ 6066 లో 104/104, వంద శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. చెగ్యాం సెంటర్ నంబర్ 6067 లో 76/76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం మూడు సెంటర్ల లో కలిపి 100% విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి తెలిపారు. పరీక్షలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు.

### ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న
# మొక్కజొన్న పంటలను పరిశీలన

### - పంటలను పరిశీలించిన బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు



ఎండపల్లి, ఏప్రిల్ 02 : (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు అనంతరం మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షం లో రైతుల పక్షాన రాస్తా రోకోలు చేపడు తామన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు, కిసాన్ మోర్చ అధ్యక్షులు రమేష్, బీజేపీ కోశాధికారి సంతోష్, బుత్ అధ్యక్షులు రవి, బీజేపి సీనియర్ నాయకులు నవీన్, నాగరాజ్, శివ, శ్రీకాంత్, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహమ్మాయి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

సుల్తానాబాద్,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు స్థానిక నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావుని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,మున్సిపల్ చైర్మన్లు,మార్కెట్ చైర్మన్, గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.



### గోదావరిఖనిలో ప్రభుత్వ ఆసుపత్రిలో

# ఉచిత కంటి చికిత్సలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) గోదావరిఖని–రామగుండం జనరల్ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని,అవసరమైన ప్రజలు వీటిని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆప్తామాలజిస్ట్ విభాగంలో శస్త్ర చికిత్సలను బుధవారం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఆప్తమాలజిస్ట్ డాక్టర్ గోపికృష్ణ ఆధ్వర్యంలో నిన్న ఒక కాట్రెక్ట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు,గోదావరిఖని పరిసర ప్రాంతాల ప్రజలు కాట్రెక్ట్ ఆపరేషన్స్ అవసరం అయితే గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రావాలని, అక్కడ అవసరమైన అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభాగ్యుడికి ఆసరా..సొంత ఖర్చులతో పింఛన్

**- మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్**



పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలే కాకుండా,అవసరంలో ఉన్నప్పుడు ఇచ్చే మాటను కూడా నిలబెట్టుకుంటారని పెద్దపల్లి పట్టణ18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ నిరూపించారు.తన వార్డుకు చెందిన వేల్పుల రాజేశం అనే వ్యక్తి కాలు ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై,వైద్యుల సూచన మేరకు మోకాలి వరకు కాలు తొలగించుకోవాల్సి వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న సంపత్, బాధితుడికి ప్రభుత్వం నుండి అధికారికంగా పింఛన్ మంజూరయ్యే వరకు ప్రతి నెలా తన సొంత డబ్బులతో ఆర్థిక సాయం చేస్తానని గతంలో హామీ ఇచ్చారు.ఆ హామీ మేరకు నేడు బాధితుడిని కలిసి రూ. 2వేల నగదును పింఛన్ రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిపాక సంపత్ మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,అర్హులైన వారు దరఖాస్తులు అందజేస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కష్టకాలంలో అండగా నిలిచిన కౌన్సిలర్ సంపత్‌పై వార్డు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాజేశం,భూతగడ్డ తిరుపతి,మేకల శంకర్, మోటం ఆశాలు,వేల్పుల కుమకయ్య,గంగుల సంతోష్,వేల్పుల సంతోష్,యాదగిరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం) : మెట్ పల్లిని నియోజకవర్గ కేంద్రంగా తిరిగి ఏర్పాటు చేయాలని మెట్ పల్లి నియోజకవర్గ పునర్విభజన అడ్ హాక్ కమిటీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండి జిల్లా కేంద్రంగా మెట్ పల్లి కొనసాగిందని, 1952 నుంచి నియోజకవర్గ కేంద్రంగా కొనసాగిందని గుర్తు చేశారు. 2009లో జరిగిన పునర్విభజన కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి నియోజవర్గాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన జరగనున్న నేపథ్యంలో మెట్ పల్లిని తిరిగి నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్ల సాయన్న, జెట్టి లింగం, ఎర్రోళ్ల హనుమాన్లు, ఎండి షాకీర్, అందే మారుతి, కొమిరెడ్డి లింగారెడ్డి, యామ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాశీభాగ్ హనుమాన్ ను దర్శించుకున్న డాక్టర్ రఘు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాకలం): పట్టణంలోని కాశీభాగ్ హనుమాన్ ను గురువారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు దర్శించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు రేండ్ల రాజన్న, వెంకటేశ్ తదితరులు ఉన్నారు. అదే విధంగా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో నిత్యసాయి



చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్పతి, అంజిరెడ్డి, శ్రీధర్ గౌడ్, డాక్టర్ సాయి, నర్సగౌడ్, ప్రశాంత్, గౌతం, శీను, శ్రీధర్, రిషి, మల్లేష్, శీను, నవీన్ రెడ్డి, వినోద్, శశి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో గల కోటి లింగేశ్వర స్వామిని బుధవారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా వీడీసీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా కమిటీ నాయకులు డాక్టర్ రఘును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ శ్రీనివాస్, చిట్యాల శ్రీధర్, పీట్ల సాయిరాం, న్యావనంది శ్రీనివాస్, మాసుల రాకేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక స్థాయి నుంచే పఠన

# నైపుణ్యాలు పెంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాస్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రీడింగ్ కాంపిటీషన్ 2026 లో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా గురువారం జిల్లా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.14 మండలాల నుంచి 22 మంది విద్యార్థులు ఈ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని,విద్యార్థులకు తెలుగు ఆంగ్లం ఉర్దూ భాషల్లో ధారాళంగా చదవడం కథలు చెప్పడం వంటి అంశాలలో పోటీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.రీడింగ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రీడింగ్ కాంపిటీషన్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించాలని వినూత్నంగా ఆలోచించిన ఉ



పాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఉండాలని అప్పుడే వారు మంచి విజయాలు సాధిస్తారని కలెక్టర్ సూచించారు.సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు జ్ఞాపికలు ప్రశంస పత్రాలను అందిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్ జిల్లా రిసోర్స్ టీం అధికారి గడ్డం జగదీశ్వర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - వీ-హబ్ ద్వారా మహిళలకు వ్యాపార నైపుణ్యాల శిక్షణ**



పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) వీ–హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం పెద్దపల్లి వీ–హబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో సెర్ప్ సంస్థకు చెందిన ఏపీఎంలు,స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు,మండల సమాఖ్య అధ్యక్షులకు వీ–హబ్ కార్యక్రమాల పై నిర్వహించిన టీఓటీ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలకు కొత్త వ్యాపార నైపుణ్యాలు నేర్పించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి పెద్దపల్లి జిల్లాలో వీ–హబ్ నైపుణ్యాల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు పొందడం,ఉత్పత్తులకు బ్రాండింగ్, లేబులింగ్ చేయడం,మార్కెట్లో స్థిరపడడం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇక్కడ అందిస్తున్నామని అన్నారు.ఇప్పటికే చిన్న స్థాయిలో వ్యాపారం చేస్తున్న మహిళలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు కూడా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.డిగ్రీ,బీటెక్ వంటి ఉన్నత చదువులు అభ్యసిస్తున్న యువతులకు ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన ఇంటర్వ్యూ నైపుణ్యాలు కూడా ఈ కేంద్రంలో అందిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగేందుకు సెర్ప్ సిబ్బంది, మండల సమాఖ్య అధ్యక్షులు సమిష్టిగా కృషి చేయాలని,విహబ్ అధికారులు ఈ దిశగా ప్రత్యేకంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.మన జిల్లాలోని వీ–హబ్ సాధించే విజయాల పరిశీలించి ఇతర జిల్లాలో కూడా వీహబ్ కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని,ఇతర జిల్లాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా మన విహబ్ కేంద్రం విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కాళిందిని,అదనపు డిఆర్డిఓ బి. రవీందర్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న,వీ–హబ్ డైరెక్టర్ జైహింద్, అసోసియేట్ డైరెక్టర్ ఉష,ప్రోగ్రాం మేనేజర్లు తాజ్,అబిద్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ఏప్రిల్02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు.99 రోజుల స్పెషల్ ప్రోగ్రాం క్రింద పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం,వైద్యశాఖ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు,రోడ్డు భద్రత పై అవగాహన, వ్యవసాయం,మహిళా సంక్షేమం వంటి వివిధ రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అమలు చేసే



వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సలహాలు అందించాలని అన్నారు.డిసెంబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిసి పాలక వర్గాలు ఏర్పడ్డాయని,15 వ ఆర్థిక సంఘం సంబంధించి పెండింగ్ నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.గ్రామాల వద్ద అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ అవసరాల మేరకు చేపట్టాలని,గ్రామ సభ కార్యక్రమంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అనే అంశం పై చర్చించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణదాతల సేవలు వెలకట్టలేనివి

**108 జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి - ఘనంగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే**



పెద్దపల్లి,ఏప్రిల్02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని 108 అంబులెన్స్ కార్యాలయంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ,నిమిషాల వ్యవధిలో ఘటనా స్థలానికి చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడడంలో ఈఎంటిల సేవలు ఎంతో చిరస్మరణీయమని కొనియాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్స అందించి,సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న సిబ్బందికి ఈ దినోత్సవం ఒక ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఉద్యోగులు దాసారపు సంపత్,పడిదం కుమార్,రాజ్ కుమార్,శ్రీనివాస్,రామినేని రవి,రాజేందర్,అనిల్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ భార్య

కరీంనగర్ ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) ఎలాబో తారం గ్రామ సర్పం చ్ తప్పట్ల రాజు తన భార్య తప్పట్ల సౌజన్యను గత ఎని మిది సంవత్సరాల క్రితం ప్రే మించి పెళ్లి చేసుకున్నాడు వారికి ఒక కుమార్తె ఒక కు మారుడు ఉన్నారు.మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా త ప్పట్ల రాజు ఎన్నికైనాడు గత కొన్ని రోజుల నుండి సౌ జన్య కడుపునొప్పి బాధతో ఉ ంటూ ఎన్ని మందులు వా డినను నయం



కానందున బుధవారం రోజున తన ఇం టిలో తన భర్త లేని సమ యంలో కిటికీ చున్నితో ఉ రివేసుకొని ఉండగా తన కూతురు చూసి తన పెద్ద నాన్న కొడుకు శ్రీనివాస్ కు చెప్పగా అతడు వచ్చి చూసి వెంటనే సౌజన్య ఉరిని తీసి ఆమె భర్తకుతెలియపరచగా వెంటనే రాజు వచ్చి తన భా ర్య సౌజన్యను చికిత్స నిమి త్తం కారులో ప్రతిమ ఆసుప త్రికి తీసుకొని వచ్చి అక్కడ చూపించగా డాక్టర్లు కరీంన గర్ తీసుకుని వెళ్ళమనగా వెంటనే ఆమెను తీసుకొని క రీంనగర్ లోని గుడ్ లైఫ్ ప్రై వేట్ ఆసుపత్రిలో చూపించ గా డాక్టర్లు చూసి ఆమె అ ప్పటికే చనిపోయినదని చె ప్పగా వెంటనే ఆమెను తీసు కొని ప్రభుత్వ ఆసుపత్రికి తీ సుకొని రాగా ఆమె మరణిం చినదని డాక్టర్లు తెలియప రచగా సర్పంచ్ రాజు ఆమె చనిపోయిన విషయం తెలి సిన వెంటనే అతడు కుప్ప కూలిపోగా అతనిని కూడా చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆ సుపత్రిలో చేర్పించగా అత డు గురువారం ఉదయం వ రకు చికిత్స పొందుతూ తి రిగి మరల ఆసుపత్రికి చేరు కున్నాడు ఇట్టి విషయం సౌ జన్య తల్లిదండ్రులకు తెలి యపరచగా కుటుంబ సభ్య లు తెలిపారు.ఆమె తల్లి దండ్రులు ప్రభుత్వాసు పత్రి కి వచ్చి తన బిడ్డను ఉద యం తన బిడ్డ గత కొద్ది రో జుల నుండి కడుపునొప్పితో బాధ పడుతుందని మాకు అ లప్పుడప్పుడు చెప్పుకుం టూ బాధ పడుతుందని ఎన్ని హాస్పిటల్ లో చూపిం చినా నొప్పి తగ్గలేదని దాని తో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమ యంలో కిటికీ ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు కూతురు మరణం పై మాకు ఎలాంటి అనుమానం లేదు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని ప్రభు త్వాసుపత్రికి వెళ్లి శవపరీక్ష జరిపించి తన కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

**- అసెంబ్లీలో చట్టబద్ధత తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేసిన ఎటపాక తెలుగు తమ్ముళ్లు**

**- చట్టబద్ధతతో అమరావతికి భద్రత**

**- టిడిపి రాష్ట్ర నాయకులు ముమ్వా శ్రీనివాస్**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక , ఏప్రియల్ 02 :-

ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని టీడీపీ రాష్ట్ర నాయకులు ముమ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎటపాక మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు ముమ్వా శ్రీనివాస్



మాట్లాడుతూ ఏపీ రాజధాని అమరావతికి అసెంబ్లీలో చట్టబద్దత కల్పిస్తూ తీర్మానం చేయడంపై , అలాగే లోక్ సభలో బిల్లు ఆమోదం పొందడంపై ప్రధాని నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , రాష్ట్ర విద్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ , పసుపులేటి రాంబాబు , అనుగోజు మురళి , గోసుల వీర్రాజు , టిడిపి పిచుకలపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు లావుడియా రవి , పాశం రాజు , దాడి ప్రవీణ్ , దాడి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బార్ అసోసియేషన్ 2026 -27 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు

**భద్రాచలం బార్ అసోసియేషన్ 2026 -27 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఎన్నికల అధికారులు..కే విద్యాసాగర్**

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఏప్రియల్ 02:

శ్రీమన్నారాయణ చేతుల మీదుగా..ముఖ్య అతిథులు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శివ నాయక్,దుర్గా భవాని చేతుల మీదుగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం భద్రాచలం లో ఈ రోజు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు గా సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శిగా పూసల శ్రీనివాసచారి, జాయింట్ కార్యదర్శి తాత లలిత, గేమ్ సెక్రెటరీగా బండి రాంప్రసాద్, లైబ్రరీ సెక్రెటరీగా పగడాల కవిత,లేడీస్ రిప్రజెంట్ గా పి తరుణి, కల్చర్ సెక్రటరీగా కొర్చ కృష్ణార్జున, కోశాధికారి గా దన్నాన రాము, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాదులు ఎం.రమణారావు, పలివెల నరసింహారావు, గొడవర్తి నాగరాజు, పోకల కృష్ణమోహన్, సురేష్ కుమార్, రేపాక కృష్ణకుమారి, అవులూరి సత్యనారాయణ, కే.ప్రకాష్, ఏవి కృష్ణ ప్రసాద్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ., బెంచ్ బార్ మధ్య రిలేషన్షిప్ మరియు మొబైల్ కోర్టు గురించి న్యాయవాదుల వివిధ సమస్యలపై తక్షణ పరిష్కార కొరకు ప్రయత్నిస్తానని తెలియజేశారు.



# వార్డు సభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వార్డు సభల నిర్వహణ ద్వారా వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్, మోచి గల్లి లో ఏర్పాటుచేసిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ వార్డు సభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తుందని, ప్రజలంతా ఆ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా నిర్ణీత వ్యవధిలోపు వార్డు సభలు ఏర్పాటు నిర్వహించి, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలాన్ని అర్హులైన వారందరూ పొందాలని చెప్పారు.

గ్రామ సభలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. స్థానిక ప్రజలు వివిధ పథకాల రూపంలో పొందిన లబ్ధి వివరాలు చదివి వినిపించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు.

అనంతరం, ఇటీవలి జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించడానికి గాను విశిష్ట కృషి చేసిన కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు శాలువాలతో సన్మానించి ,అభినందనలు తెలియజేశారు.

ఈ వార్డు సభలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, గణేష్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక ప్రజలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ జీవితాలకు మార్క్సిస్టు కార్యాలయాలే దేవాలయాలు

**- ఆదర్శ వివాహాలకు ప్రభుత్వం ప్రోత్సాహకం పెంచాలి**

**- సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఏప్రియల్ 02:

కులాంతర వివాహాలను చేసుకుని ఆదర్శవంతంగా జీవించాలి అనుకునే వారికి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యాలయాలు దేవాలయాలని కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో ఎట్టపాక మండలానికి చెందిన గొల్ల నవీన్ మేడిపల్లి కేశవి ల ఆదర్శ వివాహానికి నర్సారెడ్డి ఆచార్యులుగా వ్యవహరించి వివాహ వేడుకలను జరిపించారు. ఈ సందర్భంగా ఏం బి నర్సారెడ్డి మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం వెంటనే విడుదల చేయడంతో పాటు ఆ మొత్తాన్ని సైతం పెంచాలని కోరారు. కుల రహిత సమాజ స్థాపన కోసం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సిపిఐ ఎం కార్యాలయంలో ఎన్నో ఏళ్లగా కులాంతర ఆదర్శ వివాహాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మార్క్సిస్టు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎంతోమంది కులాంతర వివాహాలను చేసుకుని సమాజంలో ఆదర్శంగా జీవిస్తున్నారని అన్నారు. గొల్ల నవీన్ మేడిపల్లి కేశవి ఇరువురు ఆదర్శ వివాహం చేసుకునేందుకు సిద్ధపడి సిపిఐ ఎం కార్యాలయాన్ని వేదికగా ఎంచుకోవడం అభినందనీయమని వారు ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఇరువురి కుటుంబ పెద్దలతో మాట్లాడి వారిని ఒప్పించి ఈ వివాహ వేడుకలను నిర్వహిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాహ వేడుక సైతం మూడ విశ్వాసాలకు భిన్నంగా ఒకరిపై ఒకరికి నమ్మకం విశ్వాసం పెంపొందించే విధంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్నామని అన్నారు. వివాహ వేడుకల పేరుతో ఆడంబర ఖర్చులను తగ్గించే విధంగా మార్క్సిస్టు పార్టీ ఆదర్శ వివాహాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అంబేద్కర్ కలలు కన్నా కుల రహిత సమాజం నిర్మించాలంటే ఇటువంటి ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ వివాహ కార్యక్రమానికి ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి అధ్యక్షత వహించగా తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల నాయకులు చందు,ఐద్వా నాయకులు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఉస్తేల జ్యోతి ఎం సుబ్బలక్ష్మి వై పూర్ణిమ సత్యవతి నాగలక్ష్మి అంజిబాబు సిపిఎం నాయకులు ఎం వి ఎస్ నారాయణ నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ రామకృష్ణ రాయల రాములు మురళీకృష్ణ గోలి వెంకటేశ్వర్లు మేడిపల్లి కృష్ణ తదితరులు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రపంచ శాంతి కొరకు నిర్వహించు రన్ ఫర్ జీసస్

# ర్యాలీని విజయవంతం చేయండి




ఖమ్మం ఏప్రిల్ 02(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం గురువారం 4వ తారీఖున ఖమ్మం జిల్లా క్రైస్తవుల ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కొరకు గుడ్ ఫ్రైడే , ఈస్టర్ ( యేసుక్రీస్తు మరణ , పునరుత్థానముల ) సందర్భంగా జయహో జీసస్ - యేసు లేచి యున్నాడు రన్ ఫర్ జీసస్ ర్యాలీని నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని కోరుతూ సిఎస్ఐ సెంట్ మేరీ చర్చి కాంపౌండ్ నందు బ్యానర్ లను ఆవిష్కరించారు . ఖమ్మం పట్టణ, రఘునాథ పాలెం , పాలేరు నియోజకవర్గం , ఖమ్మం రూరల్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు సిఎస్ఐ మిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ కాలేజ్ గ్రౌండ్ వరకు సాగనున్న ర్యాలీ సందర్భంగా యేసు సువార్త ప్రకటించుటకు , ప్రపంచ శాంతి కోసం చేయడం మంచిది అని యావత్ క్రైస్తవ ప్రజలు సంఘ , సిద్ధాంత భేదము లేకుండా కదిలి రావాలని పిలుపునిచ్చినారు . ఈ కార్యక్రమానికి బాధ్యత వహించన రన్ ఫర్ జీసస్ ఖమ్మం కో ఆర్డినేటర్ రమేష్ బాబు చాలా మంచి కార్యక్రమం అని అభినందించినారు . ఈ సమావేశంలో నిర్వహణ కమిటీ సభ్యులు పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ జేకర్యా , వేముల సత్యం , ఏర్పుల ప్రభాకర్ రావు (హెబ్రోన్ ఎల్డర్) , పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ , సిఎస్ఐ చర్చి సెక్రటరీ సుధాకర్ , యూత్ సెక్రటరీ ఏర్పుల కిషోర్ , పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు కొమ్ము బాబురావు , పాల్ సంజీవరావు , రమేష్ పాల్ , నేలాల బాలస్వామి (సుజనరాయ్ మినిస్ట్రీస్) , సామ్యూల్ పిన్ని , చిన్ని డేవిడ్ , జీవ రత్నం , సురేష్ , సుగుణ రాజేంద్రం , సురేష్ , రవి కిరణ్ , పల్లా కిషోర్ , దాసు , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .

# గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు.

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు. అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.

గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ప్రధాన రహదారి విస్తరణకు

# భూ మార్పిడిని వేగవంతం చేయండి

**- రైల్వే చైర్మన్ కు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విజ్ఞప్తి**



ఖమ్మం ఏప్రిల్ 02(ప్రజా కలం న్యూస్ )

భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ప్రధాన రహదారి విస్తరణ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉందని, ఇక్కడ వాహనదారులు, ప్రజలు నిత్యం ఇబ్బంది ఎదుర్కొంటున్న రీత్యా రహదారి విస్తరణకు కీలకమైన భూ మార్పిడి ప్రక్రియను వేగవంతం చేసి తక్షణం ఆమోదించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే చైర్మన్ సతీష్ కుమార్‌ను కోరారు. బుధవారం రాత్రి ఢిల్లీలో ఆయనను కలిసి పలు విషయాలు చర్చించారు.

కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి రహదారి విస్తరణకు అవసరమని, దీని ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఇది స్థానిక ప్రజల దీర్ఘకాల డిమాండ్ అని పేర్కొన్నారు.

ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద..

సమాన విలువ పద్ధతిలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 3,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చి, దానికి ప్రతిగా కొత్తగూడెం వద్ద రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ప్రతిపాదన ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇవ్వగా, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు సంయుక్త సర్వే పూర్తి చేసి అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు 2025 నవంబర్ 14న బోర్డుకు ప్రతిపాదన పంపినప్పటికీ ఇంకా ఆమోదం లభించలేదని వెల్లడించారు. ప్రజలకు మేలు చేసే ఈ అంశంపై ఆలస్యం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

**కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్‌హౌ భూ భారతి పోర్టల్ అమలు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



పాలేరు ఏప్రిల్ 02(ప్రజా కలం న్యూస్ )

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ నుహౌప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. కూసుమంచి మండలంలో ఇక నుంచి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్‌హౌచేసుకుంటే ఆ వివరాలు సర్వేయర్ కు కూడా వెళ్తుందని అన్నారు.హౌ రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని,హౌ ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు.హౌ పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నామని ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో మిగిలిన మండలాలకు దీనిని ప్రభుత్వం విస్తరిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నిర్మల్ ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్‌జేడీ సత్యనారాయణ



నిర్మల్, ఏప్రిల్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్‌జేడీ) సత్యనారాయణ గురువారం నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని సందర్శించారు.

ఆయన వెంట జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) భోజన్న ఉన్నారు. ఈ సందర్శనలో భాగంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ గణితం వంటి విషయాల సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆర్‌జేడీ గారు సమీక్షించారు. మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, సూపరింటెండెంట్ సిబ్బందితో మాట్లాడి, విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం పనులు జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. సత్యనారాయణ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలోని అన్ని విభాగాలను-సమాధాన పత్రాల పంపిణీ, మూల్యాంకన హాళ్లు, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు-సమగ్రంగా పరిశీలించారు. కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తోందని సంతృప్తి వ్యక్తం చేస్తూ, పారదర్శకత, ఖచ్చితత్వం మరియు క్రమశిక్షణ పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. డీఈఓ శ్రీ భోజన్న మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి తీసుకున్న ఏర్పాట్లను వివరించి, ఉపాధ్యాయుల సహకారాన్ని ప్రస్తావించారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ మూల్యాంకనలో నిష్పాక్షికత, తప్పులులేని విధానం అత్యంత ముఖ్యమని ఆర్‌జేడీ పేర్కొంటూ, ప్రతి మూల్యాంకన అధికారి అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్శన అనంతరం మూల్యాంకన పనులు నాణ్యతకు భంగం కలగకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.



# కార్మికుల కృషితోనే బొగ్గు ఉత్పత్తి

**ఏఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి - కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసిన వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి**




మల్హార్, ఏప్రిల్ 02 ప్రజాకలం ప్రతినిధి...

కార్మికుల అంకిత భావం సమిష్టి కృషితోనే బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరినట్లు ఏఎమ్మార్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ రెడ్డి కార్మికులను ప్రశంసిస్తూ గురువారం ఒక కరపత్రం ద్వారా ప్రకటన విడుదల చేశారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ కార్మికులు సాధించిన విజయం పట్ల తాడిచెర్ల ఓసిపి మైన్ ఆవరణలో కార్మికులకు ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్వీట్లు పంపిణీ చేశారు. ఏఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి తన సందేశంలో రక్షణ సూత్రాలు పాటిస్తూ కార్మికులు సాధించిన ఈ విజయం సంస్థకు ఎంతో ప్రతిష్టాత్మకమైన విజయమని అన్నారు. కార్మికులు యాజమాన్యం ఒకే తాటిపై నడిచినప్పుడే ఇలాంటి విజయం సాధ్యమవుతుందని అన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాడిచెర్ల క్యాపిటల్ వన్ బ్లాక్ ఓపెన్ కాస్ట్ దేశంలోనే పేరు ప్రఖ్యాతలు చాటుతూ అద్భుతంగా ముందుకు దూసుకుపోతుందని ప్రమాద రహితంగా సేఫ్టీ తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ రాష్ట్ర దేశ ప్రగతికి తోడ్పడడంలో మీరందరూ భాగస్వాములని అన్నారు. ఏఎమ్మార్ ఉద్యోగుల రక్షణ, ఆరోగ్యం కోసం ఆరోగ్య బీమా పథకాన్ని పెట్టామని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఉన్న కోల్ మైన్స్ యొక్క సేఫ్టీ ప్రమాణాలకు ఇవ్వబడే స్టార్ రేటింగ్ నందు తాడిచెర్ల ఓసీపీ ప్రతిసారి ఫైవ్ స్టార్ రేటింగ్ను సాధిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్రమూర్తి కార్మికులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన,కలిశారోహణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...

నిర్మల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) : హనుమాన్ జయంతి



పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం తానూర్ మండలంలోని బొంద్రేడ్ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, కలిశారోహణ మహోత్సవంలో లిముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. అలాగే భైంసా మండలంలోని మంజ్రి గ్రామంలో జరిగిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, కలిశారోహణ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజలు ఐక్యంగా కలిసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.

# పాదయాత్రతో భద్రాచలం తరలి వెళ్లిన నారాయణపురం భక్తులు..



తల్లాడ ఏప్రిల్ 2( ప్రజా కలం న్యూస్ ): తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొంతమంది భక్తులు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని రాములోరిని దర్శించుకునేందుకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నారాయణపురంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హిందుత్వ జెండాలను చేతపట్టుకుని పాదయాత్రగా బయలుదేరి తరలి వెళ్లారు. సుమారు 8 మంది పాదయాత్రగా రాముల వారి గేయాలను ఆలపిస్తూ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు పండాలని స్వామివారిని మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిమళ్ళ కిషోర్ రెడ్డి, రెడ్ ఎం రామకృష్ణారెడ్డి. రెడ్ యం రామిరెడ్డి.రెడ్డి ఆదినారాయణ .ఎర్రమల నాగార్జున రెడ్డీ.ఎర్రమల సైదిరెడ్డి. జీడిమల్ల కౌశిక్ రెడ్డిఇతర భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



ఖమ్మం ఏప్రిల్ 02(ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఖమ్మం ట్యాంక్ బండ్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న పాల్గొని మాట్లాడుతూ అనగారిన వర్గాల విప్లవ వీరుడు తెలంగాణలో తొలి బహుజన రాజ్య స్థాపకుడు మొగలు పాలకుల గుండెల్లో సింహ స్వప్నం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలుపుతూ వారి వర్ధంతి సందర్భంగా ఆయన పోరాట స్ఫూర్తికి ఘన నివాళులు అర్పిస్తున్నాం కార్యక్రమంలో కుక్కల రామకృష్ణ ఆర్కే పగిడి ముక్కుల విజయ్ కుమార్ కాంపాటి ఉపేందర్ సతీష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి

## - వైరా వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్

వైరా, ఏప్రిల్ 2 (ప్రజా కలం న్యూస్): వైరా మున్సిపాలిటీ 9వ వార్డు వార్డు సభ గురువారం వైరా వ్యవసాయ మార్కెట్ నందు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించిన అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ప్రజల అభివృద్ధి ,విద్యారంగం, వైద్యరంగం పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని, ఇప్పటికే రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున రేషన్ కార్డులు మంజూరి, సన్నబియ్యం నాణ్యమైన విద్యతో పాటు మహిళా శక్తి పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉందని ,మరోసారి ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకురావడం జరిగింది. ఈ వార్డు సభలో ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డులు , పింఛన్ రానివారు ఎవరైనా ఉంటే వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రమేష్. మేదరమెట్ల పూర్ణయ్య. బొల్లెపల్లి శ్రీనివాసరావు. వీరపనేని చెన్నయ్య .వీరప్పనేని.కృష్ణయ్య. పైడిపల్లి శ్రీనివాసరావు. బాటిలింగ్ చంద్రం, చెరుకూరి కిరణ్ పోలూరి సైదులు రేచర్ల రామారావు, మున్సిపల్ శానిటైజర్ సూపర్వైజర్ నంద్రు నాగరాజు. ఆర్పి నాగమణి వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజకీయాలకు అతీతంగా వార్డు సభలో పాల్గొన్నారు.




## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం

# నేటి తరానికి ఆదర్శం

### - ఇల్లందలో ఘనంగా వర్ధంతి వేడుకలు
### - పేదల హక్కుల కోసం పోరాడిన మహావీరుడికి నివాళులు



ఏప్రిల్ 02, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

రాచరిక వ్యవస్థలో జమిందార్లు, జాగీర్దారుల అరాచకాలను తట్టుకోలేక మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మెరుగు రాజు గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్, ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్ తదితరులతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలపై జరిగిన అన్యాయాలపై వీరోచితంగా పోరాడిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. గెరిల్లా యుద్ధంతో గోల్కొండ కోటను జయించిన ధైర్యవంతుడు ఆయనని, బహుజనుల అభ్యున్నతికి అపార కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్,పెద్దగోని కవిరాజుగౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్, బాలగాని రాజు గౌడ్, బత్తిని రాజబాబు గౌడ్, సట్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో

# గ్రామాభివృద్ధి సాధ్యం

### - మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు
### -మహిళల సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబాటు
### -99 రోజుల కార్యాచరణతో సమగ్ర గ్రామాభివృద్ధి -ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు




ఏప్రిల్ 02, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని, గ్రామాభివృద్ధికి ఇది కీలకమని ఆమె పేర్కొన్నారు.99 రోజుల కార్యాచరణలో ప్రతి అంశం ముఖ్యమని, గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలను ప్రజలే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన ఆమె, టీఎస్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీ రహిత రుణాలు, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా పెట్టుబడి సహాయం, బీమా రక్షణ కల్పిస్తున్నామని వివరించారు.పంటల సాగులో సహజ పద్ధతులను ప్రోత్సహిస్తూ ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి బాలల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక పోషకాహార పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, పెన్షన్లు, సహాయక పరికరాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.తాగునీటి సమస్యల పరిష్కారానికి మిషన్ భగీరథ, సాగునీటి కోసం మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే అవార్డులను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సిద్ధమైన ఆవుపేడ, గోవుమూత్రం, వేపాకులు వంటి ఆర్గానిక్ పద్ధతులను వినియోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.“ఆరోగ్యమే మహాభాగ్యం” అన్న భావనతో ప్రతి ఒక్కరు జీవించాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖకి ఆకేరు వాగు పరివాహక ప్రాంతం ప్రజలు ఇసుకపై ఆధారపడి వారి కుటుంబాలు జీవిస్తున్నయని ఇందిరమ్మ ఇల్లు నేర్మిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి సకాలంలో ఇసుక అందించడానికి ఒక పాలసీ పథకాన్ని ప్రవేశపెట్టాలని మంత్రి కొండ సురేఖకి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కి కలెక్టర్ సత్యసత్య శారదా దేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలుపరిచే విధంగా చేస్తానని సానుకూలంగా స్పందించారు.

# ఘనంగా 108 నేషనల్ ఈఎంటీ దినోత్సవం

### - ఆపదలో అండగా 24X7 సేవలు. -ప్రాణరక్షకులైన 108 సిబ్బందికి ప్రజల ఘన సత్కారం




ఏప్రిల్ 02, ప్రజాకాలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ ప్రాణాలను కాపాడుతున్న 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను కొనియాడుతూ నేషనల్ ఈఎంటీ దినోత్సవాన్ని వర్ధన్నపేటలో ఘనంగా నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో కేవలం ఒక కాల్ దూరంలోనే స్పందిస్తూ 24 గంటలూ, 7 రోజులు నిరంతరం సేవలు అందిస్తున్న 108 సిబ్బంది తమ సేవల ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా 108 ఈఎంటీ సిబ్బంది కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఇప్పటి వరకు వేలాది మంది ప్రాణాలను కాపాడిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ముందుకు కూడా ప్రజాసేవే తమ ప్రథమ కర్తవ్యం అని వారు స్పష్టం చేశారు. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, అత్యవసర వైద్య సహాయం అవసరమైన ప్రతి సందర్భంలో వేగంగా స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని 108 సిబ్బందిని అభినందించారు. ప్రాణాపాయ స్థితుల్లో అండగా నిలుస్తున్న ఈ సిబ్బంది సేవలు అమూల్యమని, వారి సేవలను గుర్తిస్తూ సమాజం తరఫున సత్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని 108 సిబ్బంది సేవలను కొనియాడారు. అత్యవసర వైద్య సేవల రంగంలో 108 అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

# కలెక్టరేట్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

### - పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్



నిర్మల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, పీడిత వర్గాల కొరకు పోరాటాలు చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఇటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు.

ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, బిసి, మైనారిటీల సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, డీఈవో భోజన్న, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య పై వివక్ష

### - బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు

పాలేరు ఏప్రిల్ 02(ప్రజా కలం న్యూస్ )



రాష్ట్ర బడ్జెట్ 2026-27లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజీల్లో, యూనివర్సిటీల్లో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యపై 30% బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా మొక్కుబడిగా కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించి చేతులు జరుపుకున్నారు. తక్షణమే బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. గుండెల్లో ఉన్న 9,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా, స్కాలర్షిప్ లకు నిధులు మంజూరు చేయకుండా కొత్తగా అంతర్జాతీయ స్థాయి అంటూ అంకెల గారడి చేస్తున్నారని విమర్శించారు.బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన కేటాయింపులు చూస్తే ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంతటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా ఈ బడ్జెట్ ఉందని బొడ్డు బాబురావు దుయ్యబట్టారు.

# ప్రగతి ప్రణాళికలో బాగంగా గ్రామ సభలు

### మల్హర్ లో అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ సభలు




మల్హర్, ఏప్రిల్ 02 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా గురువారం ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించారు. రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం, మేకల రాజయ్య యాదవ్, కొండ రాజమ్మ, గడ్డం క్రాంతి, బండి స్వామి, చంద్రగిరి సంపత్, ఉప సర్పంచులు బొబ్బిలి రాజు, తాళ్ల రవీందర్, లకావత్ సవేందర్, బడితల కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

మల్హర్, ఏప్రిల్ 02 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ బాపు రెడ్డి, బొమ్మ రమేష్ రెడ్డి తండ్రి బొమ్మ బాలయ్య ఇటీవల మృతి చెందగ గురువారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి బాలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, నాయకులు సమ్మి రెడ్డి, సాయి తదితరులు ఉన్నారు.



# డప్పు మోగించిన దొమ్మాట యువకుడు

## ఢిల్లీలో మెరిసిన ఆనంద్‌కు ఘన సన్మానం.

సిద్దిపేట (ప్రజా కలం) ఏప్రిల్ 02.

మండలంలోని దొమ్మాట గ్రామానికి చెందిన యువ డప్పు కళాకారుడు దేవిగారి ఆనంద్ ప్రతిభకు ఉపాధ్యాయులు ఘన సన్మానం




చేశారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డప్పు ప్రదర్శన చేసి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ఆనంద్‌ను అభినందిస్తూ సత్కరించారు. జనవరి 26న జరిగిన ఈ ప్రతిష్టాత్మక వేడుకల్లో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సమక్షంలో దేశవ్యాప్తంగా ఎంపికైన కళాకారులలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆనంద్ ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. తన ప్రతిభతో డప్పు కళను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు జిల్లా, రాష్ట్రాలకు మంచి పేరు తీసుకొచ్చాడు. దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో చదువుకున్న ఆనంద్‌ను అదే పాఠశాలలో ఉపాధ్యాయులు సన్మానించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి ఇంతటి స్థాయికి ఎదగడం అభినందనీయమని తెలిపారు. ఇతర విద్యార్థులు కూడా ఆనంద్‌ను ఆదర్శంగా తీసుకుని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు.

# ఘనంగా మడమేలు స్వామి, ఈదమ్మల ఆలయ భూమి పూజ

గజ్వేల్:02 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో (వేములఘట్) రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రజకుల కులదైవమైన శ్రీ



మడమేలు స్వామి మరియు ఈదమ్మల గుడి నిర్మాణానికి కాలనీలో ఘనంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 9వ వార్డు కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే గ్రామాలు,కాలనీలు సుభిక్షంగా ఉంటాయని,ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. వేములఘట్ రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తమ కులదైవాల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించుకోవాలనే సంకల్పంతో ఈ భూమి పూజ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములఘాట్ గ్రామ పెద్దలు సిద్దిపేట ఎల్లం, పెద్ది బాలకిషన్, పల్లె పాటి కనక గౌడ్, కోట దుర్గయ్య,రజక సంఘం నాయకులు ప్యాట రాములు, పూలయగారి నారాయణ, మంగారి స్వామి,కర్రోళ్ల బిక్షపతి రజక సంఘం నాయకులు మహిళామణులు వేములగట్ గ్రామ ప్రజలు ఆర్ అండ్ ఆర్ కాలనీ నివసితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## కృష్ణ మేస్త్రి వోడ్డే చంద్రయ్య ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 02, (ప్రజా కలం)

మహేశ్వరం మండలం పరిధిలో ఉన్న అమీర్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుకు ,(కృష్ణ మేస్త్రిబివోడ్డే చంద్రయ్య గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటుగా, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య ,అమీర్‌పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల రమేష్ గౌడ్,అమీర్‌పేట్ గ్రామ ఎస్సిసిఎల్ అధ్యక్షులు నింగోల బాలరాజ్, అమీర్‌పేట్ గ్రామ సర్పంచ్ పోతుల మాల్లమ్మ, గ్రామ ఉప సర్పంచ్ చేగురి చంద్రకళ ,గ్రామ వార్డు మెంబర్ సభ్యులు డప్పు జనార్ధన్,మహమ్మద్ రజియా బేగం షఫీ,మంచినీళ్ల శ్రీనివాస్, అమీర్పేట గ్రామ కార్యదర్శి నిశిత నేత ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు సహా స్థానికులు పాల్గొన్నారు.



# ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి అందరూ కలిసి రావాలి

## గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కనీ లక్ష్మమ్మ



మహేశ్వరం, ఏప్రిల్ 02, (ప్రజా కలం)

ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి అందరూ కలిసి రావాలని కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కనీ లక్ష్మమ్మ కోరారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" (99 రోజుల యాక్షన్ ప్లాన్) లో భాగంగా, కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం గ్రామ అభివృద్ధిపై చర్చించడం జరిగింది .గ్రామస్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను సర్పంచ్ గారు క్షుణ్ణంగా నోట్ చేసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" మన ఊరిని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది, గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని . ఈరోజు చర్చకు వచ్చిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో (ప్రయారిటీ వైస్) పరిష్కరిస్తాం అని త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటాం అని సర్పంచ్ అన్నారు. అధే విధంగా గ్రామం గట్టుపల్లి జంగయ్య ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ చేతుల మీదగా గృహ ప్రవేశం చేసి రిబ్బన్ కట్ చేయడం జరిగింది. ఈ సమవేశంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్ వార్డ్ సభ్యులు, గ్రామ పరిధిలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఓబీలు, అంగన్వాడి, ఆశ తదితర, గ్రామ పెద్దలు , గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వార్డు స్థాయి సమావేశాల్లో ప్రతిపక్ష నాయకుడు స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ ఫోటో లేకపోవడం విచారకరం

గజ్వేల్: 02 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో పూర్తిగా విఫలమైనట్లు స్పష్టమవుతోంది. వార్డు స్థాయి సమావేశాల్లో ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫోటో లేకపోవడం తీవ్ర అభ్యంతరకరం. ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరం.ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల ప్రణాళికపై ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా సమీక్షలు నిర్వహించడం ప్రజలను మభ్యపెట్టే చర్యగా కనిపిస్తోంది. ముందుగా అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేసి, వాటి వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.వార్డు సభల్లో లబ్ధిదారుల ఎంపిక వంటి కీలక అంశాలపై ప్రజలు ముందుకు రాకపోవడం, ప్రభుత్వంపై నమ్మకం తగ్గిందనే విషయాన్ని తెలియజేస్తోంది.6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తున్నామని చెప్పడం మాత్రమే కాకుండా, వాటిని నేలమట్టంలో అమలు చేయాల్సిన



అవసరం ఉంది.గత కొంతకాలంగా నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. గజ్వేల్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి, స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

# రాయవరం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ఉదారతకు ప్రశంసలు



గజ్వేల్ నియోజకవర్గం:02 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన సర్పంచ్ రమేష్ గౌడ్ తన సేవాభావంతో గ్రామ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అవసరమైన పుస్తె మట్టెలు అందిస్తూ ఆయన చూపుతున్న సహాయం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు తమ కుమార్తెల వివాహాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గమనించిన రమేష్ గౌడ్ వారికి తోడ్పాటు అందించాలని సంకల్పించారు.ఈ క్రమంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ వివాహానికి వ్యక్తిగతంగా పుస్తె మట్టెలు అందజేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.గురువారం ఉదయం గ్రామానికి చెందిన గంపల రాజమణి లింగం కుమార్తె గంగ వివాహ వేడుకలో కూడా ఆయన స్వయంగా పుస్తె మట్టెలు అందించి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనకరాజు,ఉపసర్పంచ్ నవీన్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఈలో శివప్రసాద్ కు పీహెచ్.డీ.

పటాన్ చేరు ఏప్రిల్ 2 ( ప్రజా కలం) ప్రతినిధి

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పరిశోధక విద్యార్థి, గీతం అధ్యాపకుడు వి.శివప్రసాద్ నాయక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సబ్-6 గిగాహెర్ట్జ్ అనువర్తనాల కోసం సూక్ష్మ, సబ్ స్టేట్-సమాకలిత తరంగమార్గ-ఆధారిత MIMO యాంటెన్నాల నూతన రూపకల్పన, అమలు'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.మంజునాథాచారి గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం సబ్-6 గిగాహెర్ట్జ్ 5జీ అనువర్తనాల కోసం అధిక పనితీరు గల, సూక్ష్మీకరించిన యాంటెనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. సబ్ స్టేట్ ఇంటిగ్రేటెడ్ వేవ్ గైడ్ (ఎస్ఐడబ్ల్యూ) సాంకేతికత, హాఫ్-మోడ్ (హెచ్ఎంఎస్ఐడబ్ల్యూ), క్వార్టర్-మోడ్ (క్యూఎంఎస్ఐడబ్ల్యూ) వంటి వినూత్న పద్ధతులను ఉపయోగించుకోవడం ద్వారా, గెయిన్, బ్యాండ్ విడ్త్ లో రాజీ పడకుండా



యాంటెనా పరిణామాన్ని తగ్గించడం ఈ పరిశోధన లక్షమన్నారు. ప్రతిపాదిత మల్టీ-పోర్ట్ వీ×మీ యాంటెనాలు మల్టీ-బ్యాండ్ ఆపరేషన్లకు మద్దతిస్తాయని, అధిక వృద్ధి, విస్తృత బ్యాండ్ విడ్త్, బలమైన పోర్ట్ ఐసోలేషన్, అధిక వైవిధ్యం, చాలా తక్కువ ఎన్వలప్ కోరిలేషన్ తో సహా అద్భుతమైన పనితీరును కనబరుస్తాయని తెలిపారు

మూడు అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు, స్కోపస్ ఇండెక్స్ చేసిన ఏడు సమావేశ పత్రాలు, ఒక అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పత్ర పురస్కారాలను డాక్టర్ శివప్రసాద్ అందుకున్నట్టు వివరించారు డాక్టర్ శివప్రసాద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేనిలతో పాటు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తా

## బడంగ్ పేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా విసమ్మయ్య

మహేశ్వరం, ఏప్రిల్ 02, ( ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా వి.నమ్మయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా, సర్కిల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి, పౌర సమస్యలను వేగంగా పరిష్కరించడానికి తాను కట్టుబడి ఉంటానని తెలిపారు.ముఖ్యంగా ఆస్థి పన్ను వసూళ్లు (ఎర్లీ బర్డ్ స్కీమ్), పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, మరియు పౌర సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.అలాగే, సర్కిల్లోని అన్ని అధికారులతో సమన్వయం చేసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.హౌప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చని, వాటిని ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



# హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం, ఏప్రిల్ 02,(ప్రజా కలం)

జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ రావిరాల లో హనుమాన్



జయంతి సందర్భంగా పోచమ్మ గడ్డ వీర హనుమాన్ దేవాలయంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఈరోజు సత్యనారాయణ స్వామి వ్రతం సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తదనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# దేవతల గుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి కార్యదర్శి యెలిమెటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 02,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజికవర్గంలో జిహెచ్ఎంసి పరిధి బాలాపూర్



డివిజన్ లో కొత్తపేట్ పెద చెరువు బాల ఆంజనేయ స్వామి ఆలయం దేవతల గుట్ట ఆంజనేయ స్వామి ని హనుమాన్ జయంతి సందర్భంగా టిపిసిసి కార్యదర్శి యెలిమెటి అమరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యెలిమెటి అమరేందర్ రెడ్డి సాంబశివ, విజయ్, బాను ప్రసాద్, ఐల్వాల్ నందు, నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం మురళీధర్ రెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన.. మంత్రి దామోదర్ రాజనర్సింహ .

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా కలం):

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 316వ వర్ధంతి సందర్భంగా వారి




చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు . వారు తెలంగాణ ప్రాంతంలో అందించిన స్ఫూర్తి , త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించే విధంగా వారు నిర్మించిన కోటలను పర్యాటకంగా, పురావస్తు కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు జిల్లా కలెక్టర్ మాధురి, అదన జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇప్ప చెట్లకు అనుమతులు ఇవ్వండి

హైదరాబాద్ : తెలంగాణలో 10 లక్షల ఇప్ప చెట్లు నాటాలంటూ జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించిన ఉద్యమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా మేలు చేస్తుందన్న ఆయన డిమాండ్‌కు వివిధ పార్టీలకు చెందిన 52 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మద్దతుగా నిలవడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాం శంగా మారింది. కొంతకాలంగా ఇప్ప పువ్వు, ఇప్ప ఉత్పత్తుల ప్రాముఖ్యతను వివరిస్తున్న అనిరుధ్ రెడ్డి, తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ ఈ అంశాన్ని ప్రస్తావించిన ఆయన, ఇప్పుడు ఏకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్ప చెట్ల పెంపకాన్ని ప్రభుత్వమే ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. ఈ డిమాండ్‌కు అనూహ్యంగా పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధుల నుంచి మద్దతు లభిస్తోంది.ముఖ్యమంత్రికి రాసిన లేఖలో అనిరుధ్ రెడ్డి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలోని అర్ధ శుష్క ప్రాంతాల వాతావరణానికి ఇప్ప చెట్లు ఎంతో అనువైనవని, ఇవి కరువును సైతం తట్టుకుని బలంగా పెరుగుతాయని వివరించారు. ఇప్ప చెట్లు నేల సారాన్ని పెంచడంతో పాటు భూక్షయాన్ని సమర్థంగా నివారిస్తాయని, తద్వారా పచ్చదనాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు - డిసి చాముండేశ్వరి

కూకట్ పల్లి, ఏప్రిల్ 02, ప్రజా కలం ప్రతినిధి:

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, చెట్లను కాపాడుకోవడం వల్ల అవి మన ఆరోగ్యాన్ని మరియు పరిసరాలను కాపాడతాయని నాటిన



చెట్లను తొలగించకుండా జాగ్రత్త పడాలని డిసి చాముండేశ్వరి అన్నారు. ఎల్లమ్మ బండ వాటర్ ట్యాంక్ వద్ద గురువారం రాజన్న టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పాల్గొని చెట్లు నాటారు. ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద అసాంఘిక కార్యకలాపాలు మరియు ఆకతాయిలు తరచూ స్థానికులను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి డిసి దృష్టికి తీసుకెళ్లగా అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలను అరికట్టవచ్చని రాజన్న టీమ్ వివరించడంతో చెట్లు నాటడం జరిగిందని, స్థానిక సమస్యల మీద అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవిని డిసి ప్రశంసించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, బాబు, రాజు, అరుణ్, ఉప్పల రాజు, హరీష్, శివ, లింగన్న, సుమన్ పలువురు పాల్గొన్నారు

## శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు హనుమాన్ విజయోత్సవ శుభాకాంక్షలు

### మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగా రావు

కూకట్ పల్లి, ఏప్రిల్ 02, ప్రజా కలం ప్రతినిధి:

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్



పరిధిలోని బాగ్ అమీర్ శ్రీ శ్రీ శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు రమణ పంతులు ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా లక్ష తమలపాకు పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజదేవి రంగారావు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ఆకుల లక్ష్మణరావు, ముత్యాలు,వెంకటేష్, జగదీష్, రవీందర్, సంపత్, నరహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఉద్రిక్తత -

### కాట శ్రీనివాస్ గౌడ్ నివాసం వద్ద పోలీసుల ముట్టడి

పటాన్ చేరు ఏప్రిల్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా



వేడెక్కింది. నిన్న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో చేసిన సవాల్ ప్రకారం ఈ రోజు బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆయన నివాసం వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి ఇంటిని ముట్టడించారు కాట శ్రీనివాస్ గౌడ్ శివాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ముందుగానే అడ్డుకోవడంతో పరిస్థితి రణరంగంగా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది. చర్చకు వెళ్లకుండా తమను గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని కాట శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను పోలీసులు నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ప్రక్రియ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.



సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 02( ప్రజా కలం):

జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎండహెచ్ఓ, డీసీహెచ్ఎస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జోగిపేట, పఠాన్ చెరువు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్లు, సదాశివపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆభా ఖాతాల నమోదు సంఖ్యను పెంచాలని, ప్రతి రోగికి తప్పనిసరిగా ఆభా ఐడీ నమోదు చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఓపీ స్లిప్, డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌ను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అప్లోడ్ చేయాలని, ఫార్మసీ సేవలను కూడా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు.

ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపరచి సేవల అందుబాటును పెంచాలని తెలిపారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుతో రోగుల ఆరోగ్య చరిత్ర, పరీక్షల వివరాలు, చికిత్స సమాచారం ఒకే వేదికపై అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన మరియు సమర్థవంతమైన వైద్య సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ డా. కవిత, డా. శశాంక్, ఇతర వైద్యాధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా కళాకారుడు తుర్కపల్లి జహంగీర్ మృతి

# సమాజానికి తీరని లోటు.

### డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్.

సిద్దిపేట (ప్రజాకలం) ఏప్రిల్ 02.

ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్నే అంకితం చేసిన ప్రజా కళాకారుడు తుర్కపల్లి జహంగీర్ అకాల మరణం సమాజానికి తీరని లోటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో జహంగీర్ పార్థివదేహానికి పి.శంకర్, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల నర్సింలు, సోషల్ రిఫార్మేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, పుట్ట రాజు తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం తన కళను ఆయుధంగా మలుచుకుని జీవితాంతం పోరాడిన అరుదైన వ్యక్తిత్వం జహంగీర్ అని కొనియాడారు. దోపిడి, పీడనలేని సమసమాజ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుని తన ఆటపాటల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించిన మహోన్నత కళాకారుడని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి, వాటి పరిష్కారానికి కళారూపాల ద్వారా అవగాహన కల్పించడంలో ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. నిర్బంధ పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ప్రజల గొంతుకగా నిలిచి అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తిన



ధైర్యవంతుడు జహంగీర్ అని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో గజ్వేల్ ప్రాంతంలో ఆయన పోషించిన పాత్ర కీలకమైందని, ఉద్యమానికి ఊపిరి పోసేలా పనిచేశాడని అన్నారు. జహంగీర్ ఆత్మీయతకు మారుపేరుగా నిలిచాడని, ఎవరైనా సహాయం కోరితే ముందుండే సహజ స్వభావం ఆయనదని స్మరించుకున్నారు. ఆయన మృతి కేవలం ఒక కళాకారుడి కోల్పోవడం మాత్రమే కాకుండా, ప్రజా ఉద్యమాలకు అంకితమైన గొంతుకను కోల్పోవడమని పేర్కొన్నారు. జహంగీర్ మృతి పట్ల ఘన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబానికి సమాజమంతా అండగా ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యలపై సమరభేరి మోగించాలి

### ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అందించాలి
### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి
### మండల పార్టీ కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 02,(ప్రజా కలం)

ఇంటింటికి సిపిఐ పార్టీ సామూహిక విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రజా సమస్యలపై సమరభేరి మోగించాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను సంపూర్ణంగా అర్హులైన లబ్ధిదారులకు అందించాలనీ అందుకు ప్రజలు పోరాటాల సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ ఈరోజు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలు.

ఆర్థికంగా సామూహిక విరాళాలు అందించి పార్టీకి తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు దేశంలో 100 సంవత్సరాల పైన చరిత్ర కలిగిన సిపిఐ భారత స్వాతంత్రం కోసం తన అనంతరం జరిగిన సంస్థానాల రద్దు బ్యాంకుల జాతీయం భూ పంపిణీ ఉచిత విద్యా ఆరోగ్యం సామాజిక ఆర్థిక అంశాలలో అందరికి సమాన అవకాశాలు కల్పించాలని సిపిఐ వీరోచిత సమరశీల పోరాటాల నిర్వహించిన చరిత్ర ఉన్నదని నేటికీ అంటరానితనం కుల వివక్షత కొనసాగుతుందని సామాజిక న్యాయం జరగాలని అసమానతలు లేని సమాజం కోసం




అనేక త్యాగాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని రాబోయే జిహెచ్ఎంసి లో అధిక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి కోసం శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్పొరేషన్ డివిజన్స్ విభజన శాస్త్రీయంగా లేదని పునర్ పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో ప్రజలు ఆదరించి పోరాటాల పార్టీ అయిన సిపిఐనీ ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి మండల కార్యవర్గ సభ్యులు పిచ్చి రాజు శక్రు నాయక్ గిరిజన సమాఖ్య నాయకులు పాండు నాయక్ మండల మహిళా సమస్య కార్యదర్శి బి యాదమ్మ శ్రీను నాయక్ వీరస్వామి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ పనులు వేగవంతం చేయాలి

### యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి నిర్మాణ పనులను పరిశీలించిన
### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 02, (ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి సంబంధించిన భవన సముదాయాల నిర్మాణ పురోగతిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన నిర్మాణ పనులతో పాటు ఆ ప్రాంత రూపకల్పనలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, స్కిల్స్ యూనివర్సిటీకి చెందిన పలు భవనాలను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పటాన్చెరులో శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు..

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్ చేరు ఏప్రిల్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు పటాన్చెరు పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు శోభాయమానంగా జరుగుతున్నాయి గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, మహాదేవుని ఆలయం, చైతన్య నగర్, నర్ర బస్తి, శాంతినగర్, జెపి కాలనీ పంచముఖి హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం పంచముఖి హనుమాన్ దేవాలయం వద్ద వీర హనుమాన్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం.

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి.

సిద్దిపేట (ప్రజాకలం) ఏప్రిల్ 02.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని




పనిచేస్తోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి తెలిపారు. గురువారం దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతం ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వైస్ చైర్మన్ స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మద్దెల స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను త్వరలోనే అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల వనజ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అభినయ్, ఉప సర్పంచ్ దుర్గని దీపిక, పంచాయతీ కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు "కాట" దంపతులు

పటాన్ చేరు ఏప్రిల్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో సర్పంచ్ ఎల్లగోని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,



కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించడంతో పాటు, సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సేవకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.





## బాలల హక్కుల పరిరక్షణ వేదిక నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శిగా పోతం కరుణాకర్ ఎన్నిక.

దేవరకొండ: ఏప్రిల్ 02( ప్రజా కలం (ప్రతినిధి) బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా సహాయ కార్యదర్శిగా పీఏ పల్లి మండలానికి చెందిన పోతెం కరుణాకర్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోతెం కరుణాకర్ మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో బాలల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన , వెట్టి చాకిరి విముక్తి మరియు బాల్య వివాహాల విముక్తి కొరకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ ఎన్నికకు సహకరించిన ఎం వి ఎఫ్ ఆర్. వెంకట్ రెడ్డి, సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గంజి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు ఎర్ర శివరాజ్, జిల్లా నాయకులు శ్యాంసన్, మెరుగు పెద్దయ్య యాదవ్, శోభారాణి, విజయలక్ష్మి, లలిత, వినోద తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయ ఆఫర్లతో గెలాక్సీ A57 5G, A37 5G విడుదల




**గురుగ్రామ్,ఏప్రిల్ 02( ప్రజా కలం ప్రతినిధి)**

ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ సంస్థ Samsung భారత మార్కెట్లో గెలాక్సీ A సిరీస్‌లో భాగంగా గెలాక్సీ A57 5G, గెలాక్సీ A37 5G స్మార్ట్‌ఫోన్లను ఆవిష్కరించింది. యువ వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫోటోగ్రఫీ, పనితీరు, ఏఐ ఆధారిత ఫీచర్లతో ఈ మోడళ్లను రూపొందించినట్లు కంపెనీ వెల్లడించింది.

సన్నని డిజైన్ -- మెరుగైన మన్నిక

గెలాక్సీ A57 5G అల్యూమినియం ఫ్రేమ్‌తో, కేవలం 6.9 మిల్లీమీటర్ల మందంతో అత్యంత సన్నని A సిరీస్ ఫోన్‌గా నిలిచింది. సన్నని బెజెల్స్‌తో వీక్షణ అనుభవం మెరుగుపడుతుంది. 120Hz రిఫ్రెష్ రేట్, విజన్ బూస్టర్ టెక్నాలజీ, 1900 నిట్స్ గరిష్ట ప్రకాశం ఈ ఫోన్ ప్రత్యేకతలు. ఇరు మోడళ్లలోనూ ముందు, వెనుక భాగాల్లో గొరిల్లా గ్లాస్ విక్టస్ం రక్షణ కల్పించారు. నీరు, ధూళి నుంచి రక్షణ కోసం IP68 రేటింగ్ ఉంది. ఆరు ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్లు, ఆరేళ్ల భద్రతా అప్డేట్లు అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది.

తక్కువ వెలుతురులోనూ మెరుగైన ఫోటోలు

గెలాక్సీ A57 5G, A37 5Gలో 50MP ప్రధాన కెమెరా, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, పెద్ద పిక్సెల్ సెన్సార్‌ను అందించారు.

తక్కువ కాంతిలోనూ స్పష్టమైన ఫోటోలు తీసేలా లో నాయిస్ మోడ్, మెరుగైన ISP టెక్నాలజీని జోడించారు.

A57 5Gలో 12MP అల్ట్రా వైడ్, 5వీూ మాక్రో కెమెరా ఉండగా, A37 5Gలో 8MP అల్ట్రా వైడ్, 5MP మాక్రో కెమెరా ఉన్నాయి. ఇరు ఫోన్లలోనూ 12MP HDR ఫ్రంట్ కెమెరా ఏర్పాటు చేశారు.

ఏఐ ఎడిటింగ్ ఫీచర్ల హైలైట్

కొత్త A సిరీస్‌లో ఏఐ ఆధారిత కెమెరా టూల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'బెస్ట్ ఫేస్' ఫీచర్ ద్వారా గ్రూప్ ఫోటోల్లో ఉత్తమ ముఖ కవళికలను ఎంపిక చేసుకోవచ్చు. 'ఆబ్జెక్ట్ ఎరేజర్' టూల్‌తో చిత్రాల్లోని అనవసర అంశాలను ఇంటర్నెట్ లేకుండానే తొలగించుకోవచ్చు.

యువతను లక్ష్యంగా పెట్టిన శాంసంగ్

సోషల్ మీడియా వినియోగం, నైట్ ఫోటోగ్రఫీ, పనితీరు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ మోడళ్లను రూపొందించినట్లు Samsung వెల్లడించింది. ఆకర్షణీయ ఆఫర్లతో ఈ ఫోన్లు భారత మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

**తుమ్మలూరు ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న**
**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**





మహేశ్వరం, ఏప్రిల్ 02,(ప్రజా కలం)

99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు.రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సి.ఎస్. కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సిఎస్ అందజేశారు. గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సిఎస్ కలెక్టర్ గారితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితా దేవి, తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించిన సంగారెడ్డి పోలీసులు.

**-డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ నేరగాళ్లు పన్నిన వల.. అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదు..**
**- ఏ పోలీసు అధికారి నేరుగా వీడియో కాల్స్ చేయరు.. వీడియో కాల్స్ చేసి, పోలీసులం అంటే నమ్మకండి..**
**-సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం..**
**-సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన**
**: సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి.**




సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్–02 (ప్రజా కలం ): గురువారం సంగారెడ్డి ఎంఆర్ఓ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్, మరియు రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కు సైబర్ మోసాలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు.

తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించడానికి నేరస్తులు ఎంచుకున్న మార్గం సైబర్ నేరాలు, అమాయక ప్రజలే సైబర్ నేరగాళ్ల టార్గెట్ చేస్తూ, తక్కువ డబ్బులు ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువడబ్బులు వస్తాయని మొదట నమ్మిక కలిగించి, తరువాత ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలియని ఫోన్ నెంబర్ ల నుండి వీడియె కాల్స్ చేస్తూ.. పోలీసు అధికారులం అని మీరు క్రైమ్ లో ఇన్వాల్వ్ అయ్యారని, లేదంటే మీ అకౌంటు బ్లాక్ చేస్తామని బెదిరిస్తూ.. ఓటీపీ, పాస్వర్డ్ చెప్పాలని ఓటీడీకి గురి చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు.

ఆర్.టి.ఎ. చలాన స్కామ్స్.. మీ వాహనంపై ఆర్.టి.ఎ. ఈ –చలాన ఉందని, దానిని క్లియర్ చేయడానికి ఏపీకే ఓపెన్ ఫైల్ చేయాలని సూచిస్తారాని, ఏపీకే ఫైల్ ఓపెన్ చేసిన వెంటనే మన ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం సైబర్ మోసాగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుందని, తద్వారా ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని అన్నారు.

ఫేక్ ప్రొఫైల్ ఫేక్ స్కామ్స్.. ఫేక్ ప్రొఫైల్ తో పోలీసు అధికారులం అని, కస్టమ్స్ అధికారులం అని గుర్తు తెలియని ఫోన్ నెంబర్ల నుండి, కాల్స్, వీడియో కాల్స్ వస్తే నమ్మరాదని, ఏ పోలీసు అధికారి ఎంక్వైరీ పేరుతో నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని, డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదని అన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు.

కస్టమర్ సర్వీస్ స్కామ్స్ (ఆన్లైన్ బుకింగ్స్).. ఆన్లైన్ షాపింగ్ లో భాగంగా వివిధ రకాల సైట్లలో కస్టమర్ కేర్ నెంబర్ల కోసం సర్చ్ చేసిన వెంటనే సైబర్ మోసగాళ్ళు గుర్తించి, తప్పుడు ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ చేసి ఆన్లైన్ లో ఎంక్వయిరీ చేశారని మోసగించి సైబర్ నేరాలకు పాల్పడతారని, అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్ గారు, ఆనంద్ కుమార్, చంద్ర ప్రభాకార్, విజయరావు సైబర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అట్టహాసంగా హనుమాన్ శోభాయాత్ర.

**-హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి.**
**-అన్ని గ్రామాల్లో భక్తులు కాషాయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు.**
**-ప్రశాంతంగా ముగిసిన హనుమాన్ జయంతి శోభాయాత్ర.**
**-భారీ భద్రత ఏర్పాట్లు చేసిన పోలీసులు.**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02 ( ప్రజా కలం):: హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ మరియు బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని భవాని మందిరం నుండి భవాని మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరావు దేశ్పాండే మరియు మందుల నాగరాజ్ కసినివాసు దోమల విజయకుమార్ ప్రారంభించారు వేలాదిమంది యువత కాషాయపు జెండాలు చేతపట్టి ద్విచక్ర వాహనాలపై జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేస్తూ సంగారెడ్డి పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. వైకుంటపురం ఆలయం నుండి శ్రీ వీర హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించి హనుమాన్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెల్లారు మీ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని మెయిన్ రోడ్ బైపాస్ రోడ్డు శోభాయాత్ర కొనసాగించడం జరిగింది అనంతరం శ్రీ వైకుంటపురం ఆలయంలో అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు థిస్ పాండే మందుల నాగరాజు కసిని వాసు దోమల విజయకుమార్ ద్వారకా రవి సాహితీ రాము రమేష్ యశ్వంత్ శ్రీనివాస్ రెడ్డి రవిశంకర్ వెంకట్ రెడ్డి నరేన్ దేశ్పాండే తొంట సునీల్, ప్రవీణ్ బజరంగ్దళ్ నాయకులు లక్ష్మణ్,సృజన్ వెంకట్ భవాని ప్రసాద్ ప్రణయ్, ,అభిలాష్ ,విష్ణు ,సాయి, వేలాది మంది యువకులు పాల్గొన్నారు



# గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సొసైటీ సీఈవో విశ్వనాథం



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎల్లారెడ్డి, గండిమాసానిపేట, అడవి లింగాల్, లక్ష్మాపూర్, శివనగర్, మీసంపల్లి-1, భిక్కనూర్, మీసంపల్లి-2 గ్రామాల్లో కొబ్బరికాయలు కొట్టి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించా మన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, రైతులు, సొసైటీ సిబ్బంది సత్యనారాయణ, మల్లేష్, ఆయా గ్రామాల పిపిసి సెంటర్ ఇన్చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కొనసాగిన 'గ్రామ సభలు'

ఎల్లారెడ్డి ఏప్రిల్ 2 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలం వ్యాప్తంగా 31 గ్రామ పంచాయతీలలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు కొనసాగాయి. ఈ సందర్భంగా గ్రామ సభల్లో ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గురించి ప్రజా ప్రతినిధులు, ప్రజలు చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సర్పంచ్ ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఎవరైనా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుకుంటే దరఖాస్తు చేసి తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో 'వార్డు సభల విజయవంతం'

**- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన చైర్మన్, కౌన్సిలర్లు...**

ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12 వార్డుల్లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలు



విజయవంతమయ్యాయి. వార్డుల్లో వేరువేరుగా నిర్వహించిన వార్డు సభల్లో ప్రజల నుంచి పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు చేరేలా చర్యలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతామన్నారు. రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు దగ్గర అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ తో పాటు వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# జై హనుమాన్... జై శ్రీరామ్





**- ఘనంగా హనుమాన్ జన్మ ఉత్సవ వేడుకలు**

**- ఆలయాల్లో హనుమంతుడికి ప్రత్యేక పూజలు, అన్నదానాలు...**

ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : జై హనుమాన్... జై శ్రీరామ్... రామలక్ష్మణ జానకి.. జై బోలో హనుమాన్ కి... అంటూ యువకులు చేసిన నినాదాలతో ఎల్లారెడ్డి పట్టణంతో పాటు ఆయా గ్రామాల హనుమాన్ ఆలయాలు మారు మోగిపోయాయి. గురువారం మండల వ్యాప్తంగా నిర్వహించిన హనుమాన్ జన్మ ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఆలయాల్లో కొలువు తీరని హనుమాన్ విగ్రహాలకు అభిషేకాలు చేసిన తర్వాత చంద్రం (సింధూరం) పెట్టడంతో పాటు తమల పాకులు, జిల్లేడు పూలు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు విరివిగా అన్నదానాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్లో భక్తులతో పాటు ప్రజలు కుల, మతాలకతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని భోజనాల ఆరగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన కౌన్సిలర్ దంపతులు

**- 46, 47 వార్డుల్లో వార్డు సభల సక్సెస్**

కామారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ 46, 47 వార్డుల్లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలు సక్సెస్ అయ్యాయని ఆయా వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న, లక్ష్మీనారాయణ ముదిరాజ్ లు తెలిపారు. రెండు వార్డులకు భార్యాభర్తలు కౌన్సిలర్ లు గా గెలవడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన వార్డు సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించా మన్నారు. వాటిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. 46 వార్డు వార్డు సభ గడి రోడ్లో, 47వ వార్డు సభ సబ్ స్టేషన్ రోడ్లో ఉన్న ఓరియంటల్ స్కూల్ పక్కన శానిటేషన్ ఆఫీసులో నిర్వహించామన్నారు. ఈ సభల్లో ప్రజల నుండి పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, పెండింగ్లో ఉన్న ఫైళ్లు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పలు పథకాల అమలు కొరకు దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్, పోలీస్, అంగన్వాడి, ఆశ, ఆర్పి, వాటర్ వర్క్స్, తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి పట్టణంలో ఆకట్టుకున్న 'వీర హనుమాన్ విజయ యాత్ర' ర్యాలీ



ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో గురువారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. పట్టణంలోని సాతెల్లి బేస్ ఆజాద్ గ్రౌండ్ దగ్గర ఉన్న పబ్బతి హనుమాన్ ఆలయం వద్ద నుండి ప్రారంభమైన ఈ వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ పెద్ద మసీద్ మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ముందుగా ర్యాలీని స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లతో కలిసి భారీ హనుమాన్ శ్రీరాముడి విగ్రహాలు ఉన్న ట్రాక్టర్ల వద్ద కొబ్బరికాయలు కొట్టి జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే హనుమాన్ జన్మ ఉత్సవాల రోజు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో పలువురు యువకులు కాషాయ జెండాలతో చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జై శ్రీరామ్ జై హనుమాన్ వంటి నినాదాలు ర్యాలీ కొనసాగినంత సేపు నిరంతరాయంగా కొనసాగాయి. స్థానిక సీఐ రాజారెడ్డి, ఎస్ఐ మహేష్ ల ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ర్యాలీ జరుగుతున్న రూట్ మ్యాప్ లో నిరంతరం నిఘా ఉంచి పోలీసు సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సిద్ది శ్రీధర్ గుప్తా, ఎరుకల దశరథం, నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, పేలాల రాములు, సుభాష్ అప్ప, ఆదిమూలం సతీష్, దయాకర్, హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయానికి మైక్ సెట్ వితరణ



ఎల్లారెడ్డి, ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపూర్ గ్రామ హనుమాన్ ఆలయానికి గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా రిటైర్డ్ టీచర్ కర్ణం రామకిష్టగౌడ్ కుటుంబ సభ్యులు అరవింద్ గౌడ్, మత్తమాల జడ్పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులు సురేష్ గౌడ్ లు సుమారు 30 వేల రూపాయలు టైమర్ మైక్ సెట్ ను అందజేశారు. గ్రామ సర్పంచ్ కొండ యోగితా మధు రామకిష్టగౌడ్ కుటుంబ సభ్యులను, వార్డ్ మెంబర్ కటికెల నారాయణ ను సైతం సన్మానించారు. అనంతరం రామకిష్ట గౌడ్ మాట్లాడుతూ...పుట్టిన ఊరుకు ఎంతో కొంత మేలు చేయాలనే ఉద్దేశ్యంతో హనుమాన్ ఆలయానికి మైక్ సెట్ వితరణ చేసినట్లు తెలిపారు. ఆయనను గ్రామస్తులు అభినందించారు.



# అడివి లింగాలలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు

**- మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ అర్చన రెడ్డి**

ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అడివి లింగాల గ్రామంలో గురువారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల పశు వైద్యాధికారిణి అర్చన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ మంగలి సంతోష్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ వైద్య శిబిరంలో 43 పశువులకు పశు గణాభివృద్ధి సంస్థ వారు ఉచితంగా సరఫరా చేసిన మందులు ఇచ్చామన్నారు. గర్భకోశ వ్యాధులు ఉన్న 16 పశువులకు, ఏడింటికి సాధారణ చికిత్స అందించడంతో పాటు 20 పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం పాడి రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సూపర్వైజర్ తిరుపతి, గోపాల మిత్రలు సాయి రెడ్డి, మహబూబ్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గండి మాసాని పేటలో ఆకట్టుకున్న కుస్తీ పోటీలు...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు గండిమాసాని పేటలో గురువారం హనుమాన్ జన్మ ఉత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు నిర్వహించిన



కుస్తీ పోటీలు రసవత్తరంగ సాగాయి. అంతకు ముందు ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి సింధూరం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భోజనాలు ఆరగించారు. అనంతరం కొనసాగిన కుస్తీ పోటీల్లో మల్లాయోధులు తలపడి తమ ప్రతిభ చాటారు. కొబ్బరికాయ కుస్తీ నుండి మొదలుకొని వెండి కడియం కుస్తీ వరకు పోటీలు సాగాయి. చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన లాతూర్ కు చెందిన అయూబ్ కు గ్రామ పెద్దలు వెండి కడియాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గండి మాసాని పేట గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆక్లూర్ గ్రామంలో కొనసాగిన గ్రామసభ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 02:
వేల్పూర్ మండలంలోని ఆక్లూర్ గ్రామపంచాయతీ వద్ద



గ్రామ సర్పంచ్ జిన్నా జనార్ధన్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కావాల్సిన అవసరాల గురించి చదివి వినిపించారు. గ్రామ



స్థాయి అధికారులు గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల గురించి పై అధికారులకు తెలుపుతామని అన్నారు. గ్రామసభ కార్యక్రమంలో ఆదర్శ రైతులను గ్రామ సర్పంచ్ జిన్నా జనార్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మహేష్ బాబు హౌసింగ్ ఏఈ జిపిఓ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.





## సేవ, శక్తికి ప్రతీక ఆంజనేయుడు..

# యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా కలం): మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించే మహత్తర వేదికలు శోభాయాత్రలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం 126వ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట కొండపై గల సాలాసర్ వద్ద నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభాయాత్రను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవ, శక్తి, నిబద్ధతలకు ప్రతీక అయిన హనుమంతుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 125వ గాజులరామారం డివిజన్ కైసర్ నగర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ, భక్తుల కోరికలను తీర్చే దైవం అభయాంజనేయ స్వామి అని కొనియాడారు. భక్తులందరిపై ఆ స్వామివారి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - డాక్టర్లు సమయపాలన పాటించాలి..

### -యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి..

యాదాద్రి/రామన్నపేట ఏప్రిల్ 2 ప్రజాకలం:ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి, డాక్టర్లు,సిబ్బంది, అందుబాటులో ఉ




ండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పరిధిలోని ఎమర్జెన్సీ,మెడికల్,లేబర్ రూమ్,ఇన్ పెషేంట్ వార్డులను తిరుగుతూ,వార్డులో ఉన్న రోగులతో మాట్లాడుతూ డాక్టర్,సిబ్బంది వైద్యం మంచిగా అందిస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా,అని అడిగి తెలుసుకున్నారు.చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు ఓ.పికి ఎంతమంది వస్తున్నారని,ఆరా తీశారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు సమయానికి వైద్య సేవలు అందించాలన్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని,కాల పరిమితి అయిపోయిన మందులను తొలగించాలని సూచించారు.ప్రతి నెల ఆసుపత్రిలో ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని,ఆరా తీస్తూ,ఈ నెలలో ఎన్ని ఈ.డి.డిలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలతో తరచూ మాట్లాడుతూ వారి ఆరోగ్యం ఎలా ఉందని,ట్రాక్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేస్తున్నారని, గర్భిణీలకు,ఆశవర్కర్ లు అవగాహన కల్పించి,100 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలన్నారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని,పరిసరాలలో మట్టి ,చెత్త తొలగించి చెట్ల మొక్కలు నాటలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,మనోహర్,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్లు సూచనలు చేస్తూన్న కలెక్టర్

# రూ. 47 కోట్ల విలువైన పార్కు స్థలాలకు హైడ్రా రక్షణ

### -అమీన్‌పూర్‌లో 5,797 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్

### -ప్రజావాణి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన అధికారులు

హైడ్రాబాద్, ఏప్రిల్ 02 (ప్రజాకలం): సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండల కేంద్రంలో సుమారు రూ. 47 కోట్ల విలువైన రెండు పార్కు స్థలాలను హైడ్రా గురువారం ఆక్రమణదారుల బారి నుంచి కాపాడింది. లేఅవుట్ నిబంధనల ప్రకారం వదిలిన 5,797 గజాల పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసి, తమ బోర్డులను ఏర్పాటు చేసింది. అమీన్‌పూర్ పరిధిలోని సర్వే నంబర్లు 152, 153లలో 15 ఎకరాల విస్తీర్ణంలో మునోత్ ప్రైవేట్ ట్రస్ట్ (మేనేజింగ్ ట్రస్టీ ఫవర్‌లాల్) గతంలో 'శ్రీ వేంకటరమణ కాలనీ' పేరిట 144 ప్లాట్లతో హుడా (నఖణా) అనుమతితో లేఅవుట్ వేసింది. అయితే, 2012లో బాధ్యతలు చేపట్టిన మహాకుమార్ జైన్.. లేఅవుట్‌కు హుడా అనుమతి ఉన్నప్పటికీ అందులోని 7 ఎకరాలను వ్యవసాయ భూమిగా పేర్కొంటూ అక్రమంగా విక్రయించారు. దీనికి సంబంధించిన వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. మిగిలిన 8 ఎకరాల లేఅవుట్‌లో ఉన్న 4,960 గజాల భారీ పార్కుతో పాటు, మరో 837 గజాల చిన్న పార్కు కూడా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని వేంకటరమణ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఇటీవలే 'హైడ్రా ప్రజావాణి'లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.. వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన హైడ్రా బృందం.. పాత హుడా లేఅవుట్ డాక్యుమెంట్ల ఆధారంగా



ఆ రెండు పార్కు స్థలాలను పక్కాగా గుర్తించింది. అవి కబ్జాకు గురికాకుండా వెంటనే ఆ 5,797 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఇవి పార్కు స్థలాలని స్పష్టం చేస్తూ 'హైడ్రా' హెచ్చరిక బోర్డులను పాతారు. రక్షించిన ఈ స్థలాల విలువ మార్కెట్లో సుమారు రూ. 47 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. విలువైన ప్రజా ఆస్తులను కాపాడిన హైడ్రా అధికారులకు స్థానిక కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

### -ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అందోల్ మండలం అల్మాయి పేట లో గ్రామ సభ.

### --అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -- మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 2( ప్రజా కలం):

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని , పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల రుణాలు అందించగా, రూ.2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా,




ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు చెప్పారు.

అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు చేస్తే రహదారులు, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేట--కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు. మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడవే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు. అందోల్ ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు. పేదలకు చెందిన సుమారు 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విషయంపై ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు.

ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని , ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగా పిల్లలకు పోషకాహారంతో కూడిన రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహ నిర్మాణానికి మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఇద్దరు దొంగలను పట్టుకున్న స్థానికులు

ఖమ్మం : నేలకొండపల్లి మండలం పైనంపల్లి లో ఓ ఇంట్లో చోరీ జరిగింది. బ్రహ్మచారి కుటుంబ సభ్యులు ఆరుబయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో ఇంట్లో కి చొరబడిన నలుగురు దొంగలు యాభై తులాల వెండి, బంగారు చెవి దిద్దులు, సెల్ ఫోన్ చోరీ చేశారు.అలికిడి విని నిద్రలేచిన బాధితుడు కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకుని దొంగలను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరు దొంగలు దొరకగా మరో ఇద్దరు పరారయ్యారు.పట్టుకున్న దొంగలను నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు.

## ఐటీ కడితే రేషన్ తీసేస్తారా...

హైదరాబాద్ : "మీకు రేషన్‌కార్డు ఉందా? ఐటీ రిటర్న్స్ ఫైల్ చేశారా? వార్షికాదాయం రూ.6 లక్షల కంటే ఎక్కువ చూపించారా? అయితే మీ కార్డు రద్దవుతుంది".. ప్రస్తుతం తెలంగాణలోని గ్రామాల్లో ఈ ప్రచారం లబ్ధిదారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. స్వయంగా గ్రామ పరిపాలన అధికారులే (జీపీవోలు) ఆదాయపన్ను శాఖ నుంచి వచ్చిన వివరాల ఆధారంగా విచారణ చేస్తుండటంతో ఈ గందరగోళం నెలకొంది. ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాకపోయినా, క్షేత్రస్థాయిలో విచారణ వేగంగా జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.01 కోట్ల రేషన్ కార్డులు ఉండగా, వీటిపై 3.25 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం కోసమే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలకు ప్రామాణికంగా ఉంది. అయితే, తాజాగా ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని విచారణ జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 30,186 మంది, సిద్దిపేట జిల్లాలో 14,200 మందిపై అధికారులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఖ్య లక్షల్లో ఉంటుందని అంచనా.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com